వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కొరకు
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 58 విశాఖపట్నం, 07 డిసెంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ పర్యటన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి పట్టణంలోని 84వ వార్డు కోట్ల వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. మంత్రి అమర్నాథ్ కు మహిళలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలకు సంబంధించిన మంత్రి అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులను అమర్నాథ్ పిలిచి, కాలువల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత ఉండి, పథకాలందని వారికి సాంకేతిక సమస్యలను అధిగమించి పథకాలు అందేలా చూడాలని మంత్రి అమర్నాథ్ అదేశించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో ఈ ప్రాంత యువకులు జగన్మోహన్ రెడ్డికి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్

(మిగతా 2లో)

పిఠాపురంలో శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): దశాబ్దాల తరబడి సాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష కార్యక్రమం ద్వారా లభిస్తుందని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి మంగళవారం పిఠాపురం రెడ్డి రాజా కళ్యాణ మండపంలో భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పెండెం దొరబాబు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బుద్రా అనుబాబు తదితరులు హాజరై రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దాదాపు వందేళ్ల తర్వాత ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే జరుగుతోందని.. గ్రామాలను భూ వివాద రహితంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం భూమి విలువ బాగా పెరిగిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చెందిన నేపథ్యంలో వివాదాలు కూడా అదే స్థాయిలో పెరిగాయని.. వివిధ కారణాలతో ఎన్నో కేసులు కోర్టుల్లో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను, సమస్యలను చాలా దగ్గరి నుంచి చూశారని.. వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ క్రమంలోనే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు తెలిపారు. ఇదో సాహసోపేత కార్యక్రమమని.. ప్రజలకు న్యాయం చేయాలనే తపన, చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు వివరించారు. భూ వివాదాల పరిష్కారానికి ఓ సమగ్ర వ్యవస్థ ఉండాలని చెప్పేవారేగానీ ఎవరూ ఆ పనిచేయలేదని.. ఇప్పుడు మనసున్న ముఖ్యమంత్రి ఆ పనిచేశారన్నారు. ఈ సమగ్ర సర్వే కోసం ప్రభుత్వం దాదాపు రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. భూ లావాదేవీలను సజావుగా, ఎలాంటి వివాదాలు లేకుండా నిర్వహించుకునేందుకు ఈ సమగ్ర సర్వే దోహదం చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలంలో సర్వే జరిగిందని.. ఇన్నాళ్లకు మళ్లీ సర్వే జరుగుతోందన్నారు. రోవర్లు, డ్రోన్లు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 121 గ్రామాల్లో సర్వే పూర్తయిందని.. ముఖ్యంగా పిఠాపురంలో 55 గ్రామాలకు గాను 48 గ్రామాల్లో సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు మంగళవారం నుంచి భూ హక్కు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే, గ్రామ సచివాలయ సిబ్బంది ఎంతో సమన్వయంతో కష్టపడి పనిచేశారన్నారు. పీఠారందరికీ ఈ కార్యక్రమం సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చాలా తక్కువ సమయంలోనే లక్ష్యాలను పేరుకున్నట్లు వెల్లడించారు. సర్వే ప్రక్రియలో భూ లెక్కలను నాలుగైదు దశల్లో పరిశీలించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా తమ భూమి సర్వేకి సంబంధించి సందేహాలున్నా అప్పీల్ చేసుకోవచ్చని.. ఈ అప్పీల్‌ను సరైన విధంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల నుంచి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరగనున్నాయని.. రైతులు ఎక్కడకూ తిరగాల్సిన అవసరం లేకుండా

(మిగతా 2లో)

రహదారి బ్యూటిఫికేషన్ డిజైన్‌లను పరిశీలించిన కలెక్టర్ మల్లిఖార్జున

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్ హెచ్ -5 లా-కాలేజ్ జంక్షన్ నుండి సుమారు 3.1 కిలో మీటర్ల రోడ్డు పొడవున ఇరువైపుల సుందరీకరణ పనులు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులతో కలిసి లా కాలేజ్ జంక్షన్ నుండి పనోరమ లే అవుట్స్ వరకు (బుచ్చిరాజు జంక్షన్) రోడ్డు ఇరువైపుల పరిశీలించారు. అదే విధంగా బ్యూటిఫికేషన్ డిజైన్ లను పరిశీలన చేసి అధికారులకు తగు సూచనలను జారీ చేసారు. అనంతరం సుందరీకరణ నమూనాలకు సంబంధించి నివేదికను తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఉడా, విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు ఫలితాలపై కలెక్టర్ వివరణ

విజయనగరం: గతంలో భూ యజమానులకు తెలియకుండానే వారి భూ రికార్డుల్లో వేరే వారి పేర్లు ఎక్కడం, రికార్డులు తారుమారు కావటం చూశాం. తరతరాలుగా అనుభవిస్తున్నప్పటికీ హఠాత్తుగా నిషేధిత జాబితాలో చేర్చిన ఘటనలు చూశాం. దీనివల్ల అనేక లక్షల మంది నిరంతరంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 3,648 కి.మీ. ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇలాంటి ఘటనలు ఎన్నో నా దృష్టికి వచ్చాయి. దీనికి పరిష్కార మార్గంగా దేశంలో మరెక్కడా లేని విధంగా సుమారు 100 సంవత్సరాల తరువాత మీ అందరి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ సర్వే చేయిస్తోంది. ...ఇవన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నదాతలకు అందజేసే భూహక్కు పత్రంలో పేర్కొన్న అంశాలు.

వందేళ్ల సమస్యలకు ఒక్క సర్వేతో పరిష్కారం చూపాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే ప్రక్రియ జిల్లాలో విజయవంతంగా సాగుతోంది. మొదటి దశలో భాగంగా ఇప్పటి వరకు 24 మండలాల్లోని 179 గ్రామాల్లో సమగ్ర భూ సర్వే నజావుగా జరిగింది. సుమారు 11వేల మందికి వెబ్‌ల్యాండ్‌లో చోటు కల్పిస్తూ.. సర్వ హక్కులూ అందిస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి క్షేత్ర స్థాయిలో భూములను సర్వే చేయటంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యారు. అయితే రీ-సర్వే ప్రక్రియలో రైతుల నుంచి గ్రామస్థుల నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందటం లేదన్నది అధికారులు, సిబ్బంది చెబుతున్న మాట. అపోహలు వీడి రైతులు పూర్తి స్థాయిలో సహకరిస్తే సమగ్ర భూ సర్వేను మరింత విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొంటున్నారు.

రీ-సర్వే అవసరమా.. అవసరమైతే ఎందుకు

ఇటీవల క్షేత్రస్థాయి సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లేవనెత్తిన మొదటి ప్రశ్న ఇది. అసలు రీ-సర్వే అవసరం ఉందా, ఉంటే ఎందుకు? అనే ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఒకప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు మారాయి. ఎన్నో ఏళ్ల నుంచి పాత రికార్డుల ఆధారంగానే రిజిస్ట్రేషన్లు, ఇతర ప్రక్రియలు సాగుతున్నాయి. దీనివల్ల తప్పులు దొర్లుతున్నాయి. కావున రీ-సర్వే అవసరమే అని మూకుమ్మడిగా రెవెన్యూ, సర్వే సిబ్బంది పేర్కొన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. సాదా బై నామా ద్వారా జరిపిన లావాదేవీలకు శాశ్వత హక్కులు లభిస్తాయని, ప్రభుత్వ, దేవాదాయ భూములకు రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న జివితకాల సమస్యలకు ఒక్క రోజు సర్వేతో పరిష్కారం లభిస్తుందని ఉద్ఘాటించారు.

(మిగతా 2లో)

చీమలాపల్లి డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలు తొలగింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చీమలాపల్లి డంపింగ్ యార్డ్ లోని వ్యర్థాలను దాదాపు తొలగించామని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-8 పరిధిలోని 95వ వార్డు చీమలాపల్లి డంపింగ్ యార్డును కార్పొరేటర్ ముమ్మన దేముడు తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెందుర్తి జోన్ పరిధిలో ఉన్న చీమలాపల్లి డంపింగ్ యార్డు లోని చెత్తను దాదాపు తొలగింపు ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన వ్యర్థాలు 10 రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 15 ఎకరాల విస్తీర్ణం గల డంపింగ్ యార్డులోని 16 వేల మెట్రిక్ టన్నులలో 13వేల టన్నుల చెత్తను జివిఎంసి వాహనాలను ఉపయోగించి తొలగించామని

(మిగతా 2లో)

100% ఖచ్చితత్వంతో రీ సర్వే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో చేపట్టిన రీ సర్వే 100% కచ్చితత్వంతో ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాలులో నిర్వహించిన "జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష" పథకం రీ సర్వే శిక్షణా కార్యక్రమం (వర్క్ షాప్) లో ఆయన మాట్లాడుతూ రైతులకు రీసర్వే పట్ల పూర్తి అవగాహన కల్పించి సమస్యలను వీలైనంతవరకు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలన్నారు. ముందుగా గ్రామ సరిహద్దులను గుర్తించి, రికార్డుల ప్రకారం ప్రభుత్వ పైవేటు వ్యక్తిగత భూమి సర్వే డ్రోన్ల ద్వారా చేయాలన్నారు. సరిహద్దుల్లో తేడాలు ఉంటే విదమరిచి చెప్పాలన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు పూర్తి సమన్వయంతో కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు వాస్తవాలను అధికారులకు తెలియజేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ భూములకు వెళ్లి సర్వే చేయడం ఎంతో ప్రయాసతో కూడిన పనైనప్పటికీ జిల్లాలో అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని మెచ్చుకున్నారు. ఏ చిన్న సమస్యనైనా పై అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించుకోవా లన్నారు. కోర్టు కేసులు, పాత సర్వేలో నమోదైన పొరపాట్లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత తాసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. సర్వే చేస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను వర్క్ షాప్ లో నివృత్తి చేసుకోవాలన్నారు.



రీసర్వే నిర్వహించేందుకు అనుసరించ వలసిన ముందస్తు జాగ్రత్తలు, సర్వే చేస్తున్నప్పుడు వచ్చే సమస్యలు పరిష్కారాలు, సర్వే తరువాత రికార్డు నిర్వహణ పద్ధతులపై తాసిల్దార్ రత్నం వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, అనకాపల్లి సబ్ కలెక్టర్ వి.వి.ఎస్.ఎస్.వి.జి. రంగారావు, సర్వే శాఖ ఏడి కరుణాకర్, జిల్లాలోని తాసిల్దార్లు సర్వేయర్లు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ సైనికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సైనిక సంక్షేమ బోర్డు సమావేశం సంబంధిత శాఖల అధికారులు , బోర్డు సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ మాజీ సైనికుల కుటుంబాలకు, మరణించిన సైనిక కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం పలు రాయితీలు, ఆర్థిక సహకారం పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సేవల్లో మాజీ సైనికులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు . ఇళ్ల స్థలాలు, జివనోపాధి కోసం ప్రభుత్వం కేటాయించే భూ పంపిణీ త్వరితగతిన జరిగేలా కృషి చేస్తామన్నారు. జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రూపొందించిన ఎజెండా అంశాలపై చర్చించారు. సైనిక నగదు బహుమతి పొందిన సైనికులకు సంబంధించి నిధులు మంజూరుకు ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జివిఎంసి దుకాణాల మంజూరులో 2% రిజర్వేషన్ మాజీ సైనికులకు కల్పించేందుకు కృషి చేయాలని జివిఎంసి అధికారికి సూచించారు. అదేవిధంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో విధిలో నున్న సైనికుల కుటుంబ సభ్యుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుకు పోలీస్ శాఖకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాస్ మూర్తి, ప్రత్యేక ఆహ్వానితుడు కల్నల్ ఎ . వెంకట రామన్ , అదనపు అధికారి ,స్టేషన్ హెడ్, జ ఎం డి ఐ సి రామలింగేశ్వరరాజు , జిల్లా ఉపాధి అధికారి సుబ్బిరెడ్డి , జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. సత్యానందం, ఆర్&బి డీఈ వజ్రేశ్వరరావు , అధికారిక , అనధికారిక సభ్యులు కల్నల్ ఎస్. భాషా తదితరులు పాల్గొన్నారు.

తీమ్ మేడ్ ఫర్ భారత్ ఈ-కామర్స్ ఆపిఫ్లికేషన్లను మేలంతిగా ఫ్లిప్ కార్ట్ చేసేందుకు తమిళ, తెలుగు యూస్ ఇంటర్‌ఫేస్‌లను పరిచయం చేసిన ఫ్లిప్ కార్ట్

బెంగళూరు, (విశాఖ సమాచారమ్): భారత్ యొక్క అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్ వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్, ఫ్లిప్ కార్ట్ ఇప్పుడు తమ పరిధిని విస్తరించడానికి మరియు వివిధ ప్రాంతాలలో ఎక్కువమంది వినియోగదారులకు సేవలనందించడానికి తమిళ, తెలుగు భాషలలో పరిచయం చేసింది. ఇది వినియోగదారులు తమ ప్రాధాన్యతా భాషను ఎంచుకునే అవకాశం కల్పించడంతో పాటుగా విస్తృత శ్రేణిలోని అందుబాటు ధరల ఉత్పత్తులను తమ ప్లాట్‌ఫామ్‌పై వారు అతి సులభంగా పొందే అవకాశమూ అందిస్తుంది. నేడు ఫ్లిప్ వినియోగదారులలో 68% మంది టియర్ 2 మరియు ఆ పైన నగరాలకు చెందిన వారు. వీరిలో దాదాపు 50% మంది మొట్టమొదటిసారిగా ఈ కామర్స్ షాపర్లు. నూతన భాషను పరిచయం చేయడమన్నది దేశంలో మారుమూల ప్రాంతాల వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ తీర్చడంలో భాగం.

ఫ్లిప్ వద్ద అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం, మెట్రోయేతర నగరాలలో నివాసముంటున్న వినియోగదారులు ఆంగ్లభాష పరిజ్ఞానం కలిగి ఉన్నప్పటికీ తమ మాతృభాషలో మరింత సౌకర్యం అనుభవిస్తున్నారు. ఉత్పత్తులను కనుగొనడం, ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం పరంగా అది వారికి మరింత సౌకర్యం అందిస్తుంది. ఈ ఫలితంగానే, ఫ్లిప్ ఇప్పుడు రెండు ప్రాంతీయ భాషలను తమ ప్లాట్‌ఫామ్‌పై పరిచయం చేయడం ద్వారా వృద్ధి చెందుతున్న తమ వినియోగదారుల డిమాండ్‌ను తీరుస్తుంది. ఇటీవలనే 'హౌ ఇండియా షాప్స్ ఆన్‌లైన్ 2022' అంటూ ప్రచురించిన ఫ్లిప్‌కార్ట్-బైన్ అండ్ కంపెనీ నివేదిక ప్రకారం ప్రాంతీయ వినియోగదారులు తమ ప్రాంతీయ భాషలలో యాప్‌ను వినియోగించుకోవడానికి అమితాసక్తిని కనబరుస్తున్నారు.

శ్రీబాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నాలుగు రోజులు క్రితం విద్యార్థులకు నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఏకకాలంలో పరీక్ష పత్రాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పిఠాపురంలో ఉన్న శ్రీబాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు కృతికా శుక్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు, బాలికల మరుగుదొడ్లు, పదో తరగతి విద్యార్థులకు అందించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష పత్రాలను కలెక్టరు కృతికా శుక్ల పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు సంబంధించి నాడు నేడు కింద రెండు అదనపు తరగదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గత సంవత్సరం రూ.50 లక్షలతో టాయిలెట్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ ఆధునికీకరణ పనులు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి గత నాలుగు రోజుల క్రితం విద్యార్థులకు నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలకు సంబంధించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఏకకాలంలో పరీక్ష పత్రాలు విద్యార్థులకు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మొదటిగా నిర్వహించిన తెలుగు, గణితం సబ్జెక్టులకు సంబంధించి మంగళవారం అన్ని పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మిగిలిన రేపీల్లో జరిగిన పరీక్ష పత్రాలను కూడా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు పరీక్ష పత్రాలు అందించాలన్నారు. ఈ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, పిఠాపురం కమిషనర్ ఎన్. రామ్మోహన్ రావు, పాఠశాల విద్యాశాఖ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జయహో బిసి మహాసభకు వందలాదిగా తరలి వెళుతున్న బిసి ప్రజా ప్రతినిధులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన రేపు ఉదయం విజయవాడలో మున్సిపల్ గ్రౌండ్స్ 9 గంటలకు 82 వేల పైచిలుకు రాష్ట్ర బిసి ప్రజా ప్రతినిధులతో కలిసి జరగబోయే "జయహో బిసి మహాసభ" కార్యక్రమానికి పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో వందలాదిగా బిసి ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు నియోజకవర్గం పరిధిలో గల బలిజపేట, సీతానగరం, పార్వతీపురం మూడు మండలాలు మరియు పురపాలక సంఘం నుంచి మంగళవారం మధ్యాహ్నం బస్సులలో ఆయా మండల కేంద్రాల నుంచి బయలుదేరి బొబ్బిలి గ్రోత్ సెంటర్ వద్దకు మొత్తం 8 బస్సులు చేరుకోనగా ఎమ్మెల్యే అన్ని బస్సులో ఎక్కిన ప్రజా ప్రతినిధులను కలిసి యాత్రాన్ని అసి నరిగా ఉన్నదీ లేదీ తెలుసుకుని ప్రయాణ సమయంలో ఎవరికీ ఏ ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయించి అక్కడి నుంచి బస్సులు ప్రారభింప చేశారు. అన్ని బస్సులూ రాత్రి సమయానికి అల్లా విజయవాడ చేరుకుని రేపు ఉదయం జరగబోయే బిసి మహాసభలో కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన వోతున్నారు.

ఘనంగా డా.. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం లో పెదగంట్యాడ మండలం పెద నడుపూరు పరిధిలో ఎస్సి వీధిలో రమాబాయి అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆద్వర్యంలో భారతరత్న- బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి - కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు మంత్రి రాజశేఖర్ పాల్గొని ముందుగా గన్ ఇవ్వాలి అర్పించారు.అనంతరం రాష్ట్ర 4 5. ఆర్ సి పి నాయులు ,వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు , 76వ వార్డు సీనియర్ వైయస్సార్ సిపి నాయకులు మంత్రి శంకర్ నారాయణ , వైఎస్ ఆర్ సి పి. నాయకులు దొడ్డి రమణ, కాంగ్రెస్ నాయులు జెర్రిపోతుల ముత్తాలు, బహుజన సమాజాది పార్టీ నాయకులు, దళిత నాయకుడు

ఆడ్డూరి ఈశ్వరరావు, రామమోహనరావు, రామబాయి, కడు సంఘం అభ్యక్షులు ఎద్దు అప్పారావు, సెంబరి నడుపూరు, నత్యానందం, ఎద్దు రోహిత, ప్రవీణ్ ,పాల్గొన సిమ్మిట్ అప్పారావు , అరుణ తదితర పార్టీ నాయకులు అధ్వర్యంలో ఘననివాళులర్పించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ పర్యటన

మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, ఇప్పటికే రాష్ట్రానికి పలు కంపెనీలను తీసుకువచ్చారని ఇందులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. సగటు ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అయన చెప్పారు. నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమర్నాథ్ సూచించారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేసి లేదని అయన అన్నారు. అర్హత ఉండి పథకాలందని వారు, తనను సంప్రదిస్తే అర్హతను బట్టి పథకాలు అందజేస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు...

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు

డాక్టర్ టీకెచ్చి వెంకట సత్యవతి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పలక యశోద జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి కొరుకొండ రాఘవ 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్ కొణతాల మురళీకృష్ణ కొరుకొండ రమేష్ కొరుకొండ కాశీ క్రాంతి కుమార్ నకల గొవింరు కొరుకొండ కన్నబాబు ఏఎంసి డైరెక్టర్ శోభ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ

గ్రామ స్థాయిలోనే రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల వివరించారు.

ఎవరూ కంగారుపడాల్సిన అవసరం లేదు: జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ:- జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ చట్ట ప్రకారం అన్ని జాగ్రత్తలతో జల్లాలో సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం స్టోన్ ప్లాంటింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. భూ హక్కు పత్రాల్లో ఏవైనా సరిచేయాల్సినవి ఉంటే ఎంఆర్‌వో లేదా ఆర్‌డీవోను సంప్రదించవచ్చని, ఎవరూ కంగారుపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సర్వే, రెవెన్యూ శాఖల సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని.. ఇతర జిల్లాల నుంచి కూడా డిప్యుటేషన్‌పై వచ్చి సేవలందించారన్నారు. వీరందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

రైతులకు వరం: ఎమ్మెల్యే పెండెం దొరబాబు:- వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం రైతులకు ఒక వరం లాంటిదని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు పేర్కొన్నారు. సమగ్ర భూ సర్వే పనులకు సంబంధించి సైలెట్ ప్రాజెక్టగా నవకంద్రవాడ గ్రామంలో నిర్వహించడం జరిగిందని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న జగనన్న భూ హక్కు పత్రాల పంపిణీని జిల్లాలో తొలిసారిగా పిఠాపురం నుంచి ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పెండెం దొరబాబు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, జల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ బి.లక్ష్మీనారాయణ, పిఠాపురం మండల ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు, యు.కొత్తపల్లి మండల ఎంపీపీ కాలే సుధా, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యులు ఉలవకాయల నాగేశ్వరరావు, గుబ్బల తులసీ కుమార్, పిఠాపురం కమిషనర్ ఎన్.రామ్మోహన్ రావు, తహసీల్దార్ పి.త్రినాథ్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు ఫలితాలపై కలెక్టర్ వివరణ

రీ-సర్వే జరిగితే రైతుకు కలిగే ప్రయోజనం ఏంటి

రీ-సర్వే ద్వారా రైతులకు ఎన్ని ప్రయోజనాలు ఒనగూరుతాయి. ఒకప్పటిలా కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేదు. చలానాలు కట్టాల్సిన అవసరం లేదు. డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండదు. ఒక్క మాటలో చెప్పాలంటే పైసా ఖర్చు లేకుండా తన ఆస్తికి సర్వ హక్కులూ లభిస్తాయి. సాగుచేసుకుంటున్న పొలాలతో పాటు 4 లక్షల ఖాతాలకు సంబంధించిన గ్రామ కంఠాలకు, సాదా బై నామా ద్వారా జరిగిన లావాదేవీలకు కూడా సంపూర్ణ హక్కులు లభిస్తాయి. వారసత్వంగా వచ్చిన భూములకు కుటుంబ సభ్యుల సమక్షంలోనే చిటికెలో పరిష్కారం లభిస్తుంది. అంతేకాదు సరిహద్దు గొడవలు.. పంచకాల చిక్కులు తొలగిపోతాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే సర్వే వల్ల భూములకు సంబంధించి ప్రత్యేక ఎల్.పి.ఎం. నంబర్ ద్వారా అన్ని వివరాలు క్యూ ఆర్ కోడ్‌లో నిక్షిప్తమై ఉంటాయి. దీంతో భవిష్యత్తులో ఎవరూ సంబంధిత రైతుల అనుమతి లేకుండా పేర్లు గానీ, సరిహద్దులు గానీ మార్చలేరు. చివరికి రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు కూడా ఓటీపీ వస్తే గానీ ప్రక్రియ ముగియదు. అత్యంత కచ్చితత్వం, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 20వేల సర్వే రాళ్లను రైతుల భూముల సరిహద్దుల్లో ఇప్పటికే పాతారు.

రైతులు చేయాల్సిన పనేమిటి...

సమగ్ర భూ సర్వే ప్రక్రియలో అధికారుల బాధ్యత ఎంత ఉందో.. రైతుల బాధ్యత కూడా అంతే ఉందని కె.ఆర్.ఆర్.సి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఆర్.వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. తమ భూములను కాపాడేందుకు.. రక్షణ కల్పించేందుకు రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు, సిబ్బంది రైతుల పాలాల వద్దకే వెళుతున్నారని గుర్తు చేశారు. రీ-సర్వే ప్రక్రియ నిర్ణీత కాలంలో సజావుగా సాగేందుకు రైతులు పూర్తి స్థాయిలో సహకరించాల్సి ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. సమగ్ర భూ సర్వే జరిగే గ్రామాల్లోని రైతులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబరు, ఫోటో, ఇతర ప్రాథమిక వివరాలు అందించాల్సి ఉంటుందని వివరించారు. గ్రామంలో భూములు ఉండి అందుబాటులో లేని వ్యక్తులు వారి బంధువులను గానీ, స్నేహితులను గానీ పంపించి సర్వే చేయించుకోవాలని సూచించారు.

అనుమానమొస్తే మళ్లీ.. మళ్లీ చెస్తారు

రీ-సర్వే జరిగిన భూమిలో రైతులకు ఎలాంటి అనుమానాలున్నా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. దగ్గరుండి సమస్యను పరిష్కరిస్తారు. నిబంధనల ప్రకారం రీ-సర్వే జరిగే గ్రామంలో ముందుగా ఫార్మ్ - 10ను అనుసరించి చాటింపు వేస్తారు. ఫార్మ్ - 19ను అనుసరించటం ద్వారా వ్యక్తిగత సమాచారం అందిస్తారు. 9(2) ద్వారా సర్వే ప్రక్రియ ముగిస్తారు. ఒకవేళ రైతుకు ఈ దశలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే 10(1) ద్వారా అప్పీలకు వెళ్లొచ్చు. రైతుల ఫిర్యాదును పరిశీలించిన ఉన్నతాధికారులు మళ్లీ సర్వే చేయిస్తారు. అప్పటికీ సంతృప్తి చెందకపోతే ఆర్.ఓ.ఆర్. నిబంధనల మేరకు అప్పీవో కోర్టులో సంప్రదించవచ్చు.

త్వరలోనే పట్టాల పంపిణీ... రెండో దశకు శ్రీకారం

సమగ్ర భూ సర్వే ప్రక్రియలో భాగంగా మొదటి దశ విజయవంతంగా ముగిసింది. మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 24 మండలాల్లో రీ-సర్వే పూర్తయింది. 179 గ్రామాల్లోని 11వేల మంది రైతులకు త్వరలోనే సంబంధిత భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. మొదటి దశ పూర్తయిన నేపథ్యంలో మరో 150 గ్రామాల్లో రెండో విడత సర్వే చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. డిసెంబర్ ముగిసే నాటికి 75 గ్రామాల్లో, ఫిబ్రవరి ముగిసే నాటికి మరొక 75 గ్రామాల్లో రెండో దశ సర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు కార్యాచరణ మొదలు పెట్టింది.

సువర్ణావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వందేళ్ల తర్వాత వచ్చిన సువర్ణావకాశం ఇది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు, సిబ్బంది రైతుల పాలాల వద్దకే వచ్చి సర్వే చేస్తున్నారు. ఒక్క రోజు సమయం వెచ్చిస్తే జీవితకాల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ అవకాశాన్ని వదులుకుంటే భవిష్యత్తులో మరలా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కావున రైతులందరూ అందుబాటులో ఉండి సమగ్ర భూ సర్వేను చేయించుకోవాలని, అధికారులకు, సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతులకు మేలు చేసే బృహత్తర కార్యక్రమం

రైతుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం ఇది. రైతులకు మేలు చేసే బృహత్తర కార్యక్రమం రీ-సర్వే. పూర్వం ఎప్పుడో సర్వే జరిగిందని విన్నాం. మేం చూడలేదు. ప్రస్తుతం చేపట్టిన కార్యక్రమం వల్ల అధికారులే రైతుల వద్దకు వచ్చి సేవలు అందిస్తున్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించి రీ-సర్వేను గనుక పూర్తి చేయగలిగితే అందరికీ మంచి జరుగుతుంది.

రికార్డుల్లోకి మా పేరు వచ్చాయని చెప్పారు

మా తాత నుంచి వారసత్వంగా వచ్చిన భూములు ఎవరెవరి పేర్లో ఉండేవి. ఇటీవల అధికారులు వచ్చి మా భూములను సర్వే చేశారు. ఈ కార్యక్రమం వల్ల మాకు ప్రయోజనం కలిగింది. తాతయ్య నుంచి వచ్చిన భూములకు ఇప్పుడు మా పేర్లు వచ్చాయి. కొత్తగా అందజేసే రికార్డులోక్లో మా పేరు వస్తాయని చెప్పారు.

చిమలాపల్లి డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలు తొలగింపు

తెలిపారు. యార్డులోని వ్యర్థాల తొలగింపు పై స్థానిక ప్రజలు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఇప్పటికీ ఆరిలోవ, జోన్-4 సీవేజ్ ఫారంలోని వ్యర్థాలను తొలగించామని, మిగిలిన డంపింగ్ యార్డులోని వ్యర్థాలను కూడా తొలగింపు ప్రక్రియను అంచలంచలెలుగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం చీమలాపల్లి డంపింగ్ యార్డు శుభ్రమైన వెంటనే ఆ ప్రాంతాన్ని పార్కుగా అభివృద్ధి పరిచేందుకు అంచనాలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, డిడి(హార్టికల్చర్) ను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెవిఎల్‌ఎ కాష్ట్రి, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎసిపి రమణ మూర్తి, పర్యవేక్షక ఇంజినీరు ఎస్. కృష్ణ రావు, కార్యనిర్వాహక ఇంజినీరు

పంచాంగం

బుధవారం 07-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. చతుర్దశి ఉ. 08.02
నక్షత్రం : కృత్తిక ఉ. 10.26
వర్జ్యం : రా. 03.51 . ల 05.35

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

నేటి ప్రాముఖ్యతలు

సాయుధ దళాల జెండా దినం: దేశ గౌరవాన్ని కాపాడటానికి సరిహద్దుల్లో ధైర్యంతో పోరాడిన అమరవీరులను గౌరవార్థం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటారు.

అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం: అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా డిసెంబరు 7 న రాష్ట్రాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దాని ప్రాముఖ్యత, అంతర్జాతీయ వాయు రవాణాలో ICAO పోషిస్తున్న పాత్ర గురించి అవగాహన పెంచడానికి జరుపుకుంటారు.

రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు లో సచివాలయం 3, 8లో రెండవ విడతలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలను వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష,పిల్లి వీర్రాజు, డాక్టర్. ఆర్. ఎస్ నాయుడు, పోలారావు బేగం సచివాలయ సిబ్బంది వాలంటరీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయాణికుల కోసం కాంటాక్ట్స్ బోర్డింగ్‌ను ప్రారంభించిన ఎన్ఈసీ ఇండియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ 1 అంటే గురువారం నాడు ఫేసింగ్ రిక్గ్నిషన్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ టెక్నాలజీ ద్వారా ప్రయాణీకుల కాంటాక్ట్స్ బోర్డింగ్‌ను ప్రారంభించింది . దీనిద్వారా దేశంలోని డిజిటల్ ఫ్రేమ్వర్క్‌ను మరో స్థాయికి తీసుకువెళ్లడంలో ఎన్ఈసీ ఇండియా కృషి చేసింది . కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా .. వారాణసి విమానాశ్రయంలో డిజియాత్ర కార్యక్రమాన్ని వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు . ప్రతి పౌరుడు చాలా సుల భంగా తమ ప్రయాణాన్ని పూర్తి చేసేందుకు ఈ డిజియాత్ర ఎంతగానో సహాయపడుతుంది ఫేసియల్ రిక్గ్నిషన్ ప్లాట్‌ఫారమ్ అందించే ఆఫ్ - ఇన్ సర్వీస్ ప్రయాణీకులు ఫిజికల్ డాక్యుమెంట్లైన పాస్పోర్ట్ మరియు బోర్డింగ్ పాస్లను సమర్పించాల్సిన సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుంది . సేవలను పొందేందుకు ప్రయాణీకులు తమ వివరాలను డిజియాత్ర యాప్లో వన్ - టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.ఇది ప్రస్తుతం బెంగళూరు , వారణాసి మరియు న్యూఢిల్లీ విమానాశ్రయాలలో అమలులో ఉంది . రెండో దశలో భాగంగా , హైదరాబాద్ , కోలకాత , పూణే మరియు విజయవాడ విమానాశ్రయాలలో ప్రారంభం అవుతుంది.

అజాని బయోటెక్ లిమిటెడ్ వారి రూ.29.01 కోట్ల రైట్స్ ఇష్యూ డిసెంబర్ 7 న సబ్‌స్క్రిప్షన్ కు సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జంతు ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు, జంతువుల దాణా సప్లిమెంట్లలో ప్రముఖ సంస్థలలో ఒకటైన అజాని బయోటెక్ లిమిటెడ్ (ఎన్ఎస్ఇ ఆజాని) 2022 డిసెంబర్ 7న రూ.29.01 కోట్ల రైట్స్ ఇష్యూను తెరవనుంది. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చడానికి, కొత్త ప్రాంతాల్లోకి ప్రవేశించడానికి, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. కంపెనీ రైట్స్ ఇష్యూ ప్రతి పేరుకు రూ.6 ధరకు.. అంటే, డిసెంబర్ 6, 2022 న ముగింపు షేరు ధరపై 30% తగ్గింపుతో అందిస్తున్నారు. రైట్స్ ఇష్యూ డిసెంబర్ 15, 2022 న ముగుస్తుంది.

రూ.2 ముఖ విలువ కలిగిన 4,83,60,313 పుల్లి సెయిడ్-అప్ ఈక్విటీ షేర్లను ఒక్కో ఈక్విటీ పేరుకు రూ.6 చొప్పున మొత్తం రూ.29.01 కోట్లకు జారీ చేయనుంది. ప్రతిపాదిత ఇష్యూ కోసం హక్కుల అర్హత నిష్పత్తి 2930 గా నిర్ణయించారు. (6కొత్త షేరే నవంబర్ 25 న ఈక్విటీ వాటాదారులు కలిగి ఉన్న ప్రతి 30 ఈక్విటీ షేర్లకు రూ.2 ముఖ విలువ కలిగిన 29 ఈక్విటీ షేర్లు), ఆన్-మార్కెట్ రైట్స్ అర్హతలకు చివర తేదీ డిసెంబర్ 9, 2022.

ఈ విషయంపై అజాని బయోటెక్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జఫ్రోల్ సింగ్ మాట్లాడుతూ, ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించడం, కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం, ఎక్కువ మంది ఛానల్ భాగస్వాములను జోడించడం, మరింత ఎక్కువ మంది రైతులతో కలిసి పనిచేయడంపై దృష్టి సారించడంతో కంపెనీ ఇటీవలి కాలంలో ముఖ్యమైన వ్యూహాత్మక చొరవలను తీసుకుంది.

విశాఖ సమాచారమ్

బుధవారం 07-12-2022

లంకాయాం శాంకరీదేవి

ఇది 18వ శతాబ్దంలో జరిగిందట

శ్రీలంక కూడ అప్పట్లో భారతదేశపు అనుబంధమే.

అనేక పల్లెకారులు సముద్రమార్గం ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు శ్రీలంకకు వెళ్లి చేసుకుంటుండేవారు.

ఒక సమయంలో తమిళపులులుగా కొన్ని ఉద్యమాలు , అల్లరులు, గొడవలు జరిగిన విషయం మనందరికి తెలిసినదే!

ఆసమయంలో జరిగిన సంఘటన ఇది. హఠాత్తుగ జరిగిన ఈ సంఘటనతో భయభ్రాంతులైన పల్లెజనం తమ తమ వర్తకసామగ్రిని హుటాహుటిన ఓడలలోనికి ఎక్కించి ఉరుకులు పరుగులమీద స్వస్థలాలకు చేరుకుని' బతుకుజీవుడా' అనుకుంటూ ఊపిరి పీల్చుకున్నారు.

అయితే తూర్పుగోదావరి కాకినాడ దగ్గర తాళ్లరేవు అనే ఒక కుగ్రామంకు చెందిన ఒక ఓడలోని వస్తువులను తాళ్లను ఖాళీ చేస్తుండగా అందులోనుండి ఒక అమ్మవారి విగ్రహం తాళ్లమధ్యలో పడుకుని కనిపించిందట.

గ్రామస్తులంతా తెల్లబోయి "ఈ విగ్రహం ఎక్కడిది? ఎలా వచ్చింది? ఎవరీఅమ్మ? ఏం చెయ్యాలి?" అని ధర్మమీ మాంసలో పడ్డారు.

పల్లెజనం అమాయకులు.. ఇప్పటంత communication లేదు. మాయలు, కుతంత్రాలు తెలియవు. ఊరిపెద్దలను కలిశారు. శ్రీలంకనుండి వచ్చిన ఓడలలో వచ్చింది 'శాంకరీదేవి' అని తెలుసుకునేటంత విజ్ఞానులు కారు వాళ్లు.

"అమ్మ తనంత తానుగా మనలను కాపాడటంకోసం వచ్చిన దేవీస్వరూపం" అని మాత్రమే వాళ్లకు అర్థమైంది.

గురువారంనాడు (లక్ష్మీవారంనాడు) దొరికింది కనుక మహాలక్ష్మి అని పేరు పెట్టి అదే ప్రదేశంలో ప్రతిష్ఠించుకుని పూజలు చేసుకోవటము మొదలు పెట్టారు.

అప్పటినుండి 2016 ఫిబ్రవరి వరకు శ్రీలంకలో శాంకరీదేవి పీఠంలో పీఠంమాత్రమే వున్నది. విగ్రహం లేదన్న విషయం మనందరికీ తెలుసు.

శక్తిపీఠంకోసమే శ్రీలంకకు (తీసుకు) వెళున్న యాత్రికులను తృప్తిపరచటం కోసంశ్రీలంక ప్రభుత్వంవారు (commercial purpose &income కోసం) ఆ పీఠంపై శాంకరీదేవి పేరుతో2016 ఫిబ్రవరిలో మరొక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

అసలు "శాంకరీమాత" లంక రాక్షసులమధ్య, సీతామాత అన్నికష్టాలు పడ్డ ఆప్రదేశంలో" వుండటానికి ఇష్టపడక మనవాళ్లతో మనదేశానికి తనంత తానుగా తరలివచ్చింది.

తూర్పుగోదావరిజిల్లా కాకినాడనుండి యానాం వెళ్లేరోడ్డులో తాళ్లరేవు దగ్గర "మట్లపాలెం మహాలక్ష్మి"పేరుతో కొలువై వున్నది.

కేవలం శక్తిపీఠంకోసమే యాత్ర చేయాలనుకున్నవారు యానం వెళ్లి దర్శించుకోండి. ఈ విషయం 9 వ తరగతి పాఠ్యాంశాలలో కూడ వున్నది.

బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి మూడు దశాబ్ధాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 6 డిసెంబర్ 1992 బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటన జరిగి 30 సంవత్సరాలు అయిన నేపథ్యంలో మంగళవారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూర్ణ మార్కెట్ బౌధార రోడ్ లో గల స్క్రాప్ దుకాణాల వద్ద వినూత్నంగా చర్చి ఫాదర్, అర్చకుడు వేషధారణలతో హిందూ ముస్లిం క్రైస్తవ మతాల ఐక్యతను చాటుతూ హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే విభిన్న మతాలు జాతులు కలిగిన దేశం భారతదేశం అని ఇది భారతదేశం యొక్క ప్రత్యేకత అని కానీ ఈరోజు మత విద్వేషాల పేర తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు రాజకీయ పార్టీలు మరి ముఖ్యంగా బిజెపి చూస్తుందని తెలియజేశారు. భారతదేశ స్వతంత్ర పోరాట ఉద్యమం మొదలు ఇప్పటివరకు భారతదేశ నిర్మాణంలో ముస్లింలతో సహా అన్ని మతాలవారు పాటుపడబట్టే దేశం ఈరోజు ఈ స్థాయిలో ఉందని అభివృద్ధి చేస్తామని, ఉద్యోగాలు ఇస్తామని జనాన్ని మభ్యపెట్టి గెలిచిన బిజెపి ప్రభుత్వం ఈరోజు మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశంలో ప్రజలను మరీ ముఖ్యంగా యువతను తప్పుదారి పట్టించేందుకు చూస్తుందని అసత్యాలను ప్రచారం చేస్తుందని ఈ పరిణామాన్ని జాగ్రత్తగా గమనించకపోతే దేశానికే ప్రమాదమని తెలియజేశారు. స్థానిక నాయకులు రహమాన్ గారు మాట్లాడుతూ ఆవాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని, దేశ జనాభాలో 20 శాతం గా ఉన్న ముస్లింలు దేశ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని వారిని తీవ్రవాదులుగా చిత్రీకరించి విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని హెచ్చరించారు. సిపిఎం నాయకులు వై రాజుగారు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగా శాస్త్రవేత్త మాజీ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం గారి ఉదాహరణ భిన్నత్వంలో ఏకత్వానికి మచ్చు తనక అని ఈరోజు బిజెపి ప్రభుత్వం సోషల్ మీడియాని ఉపయోగించుకుని యువతను మత విద్వేషాల వైపు రెచ్చగొడుతున్నారని ఈ మధ్యకాలంలో 2002 గుజరాత్ మారణకాండ లో బిల్ కిస్ భాను అనే గర్భవతిని అతికిరాతకంగా మానభంగం చేసి శిక్ష అనుభవిస్తున్నటువంటి 11 మంది ఖైదీలను సత్ప్రవర్తన పేర విడుదల చేయడం బిజెపి రాక్షసత్వానికి పరాకాష్ట అని అన్నారు. దేశ ప్రజలందరూ భారతదేశ యొక్క లౌకికత్వాన్ని బ్రతికించుకోవాలంటే ఈ మత పార్టీలను గద్దె దించాల్సిందేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్, అబ్దుల్ రెహ్మాన్, అబ్దుల్ సమద్, షేక్ రబాని, అబ్దుల్ గఫర్, సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, ఎం సుబ్బారావు, శేఖర్, నర్సింగరావు, ఎం సంజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కరించుకొని ఘనమైన నివాళి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించగానే తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ఒక భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని భారత రాజ్యాంగ శిల్పి అటువంటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్, దాడి వీర వెంకట అప్పారావు ,బోడి వెంకట్రావు, మల్ల గణేష్, బుద్ధ భువనేశ్వరరావు ,విల్లూరి రమణబాబు ,దొడ్డి జగదీష్ ,బుద్ధ విశ్వనాథం, విల్లూరి సత్తిబాబు, గుర్రాల వాసు ,దాడి జగన్నాథరావు ,అండబోయిన శేషు ,పిలా శ్యామ్, బుద్ధ ఈశ్వరరావు ,పేర్ని ప్రసాద్, దూలం ప్రసాద్ ,కర్రి మల్లేశ్వరరావు ,పొలిమేర నాయుడు, కాండ్రేగులు సత్యనారాయణ ,పెంటకోట వెంకటరమణ , కోట్ని రామకృష్ణ ,బుద్ధ మహాలక్ష్మి నాయుడు ,విల్లూరి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే వేయాలి

చోడవరం, (విశాఖ సమాచారమ్): వి. మాడుగుల మండలంలో వి మాడుగుల ఎంపీ.డీ.ఓ ఆఫీస్ వద్ద మంగళవారం పంచాయతీ కార్మికుల పెండింగ్ లో ఉన్న జీతాలు వేయాలని నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం ఎంపీ.డీ.ఓ మీనా కుమారి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇ. నరసింహమూర్తి మాట్లాడుతూ వి.మాడుగుల మండలంలో గ్రామ సచివాలయాల్లో పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ అంబాసిడర్స్ గ్రీన్ గార్డ్ పంచాయతీ సీపరులకు పెండింగ్ లో 12 నెలలుగా జీతాలు పడని వారు 11 నెలలు జీతాలు పడని వారు 6 నెలలు 8 నెలలు జీతాలు పడినవారు పనిచేస్తున్నారు ఈ పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే వేయాలని కార్మికులకు ప్రతి నెల10 తేదీలోపు జీతాలు వేయాలని పంచాయతీ కార్మికులకు 21 జీతం పెంచాలని రాజకీయ వేధింపులు ఆపాలని కార్మికులకు అవసరమైన పనిముట్లు కచ్చా పారలు. ముల్లపారలు. చీపురులు. గుణపాలు. పారలు. బ్లౌజులు. శాంటేజర్లు. సబ్బులు. మాస్కులు. యూనిఫారం. తోపుడు బళ్ళు. రిపేర్లు చేసి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కే. అచ్చిబాబు సెక్రెటరీ ఏ ఈశ్వరరావు అప్పారావు. కామరాజు. నరసింగరావు కార్మికులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ బి. ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలో అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ డివిఆర్ క్యాంప్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచాలోనే అతిపెద్ద లిఖిత పూర్వక భారత రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన గొప్ప వ్యక్తని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగ పడే ఎన్నో హక్కులను మనకు అందించడం జరిగిందని వాటిని మనం కాపాడుకుంటూ ఇతరుల హక్కులను కూడా కాపాడవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం భీముని గుమ్మ%శీ% వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ,ఈ సందర్భంగా కటారి దేవుడు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు , గవరపాలెం అంబేద్కర్ నగర్ వద్ద డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేబాక రామారావు, కంటపల్లె వెంకట్రావు ,రేబాక మధుబాబు, 80 వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, 81వ ఇంచార్జ్ పీల రాంబాబు, మల్ల రాజా , శిలపర్శెట్టి బాబి ,కాండ్రేగుల శ్రీరామ్, కంటపెళ్లి శోభారాణి కోటిపల్లి జేజి బాబు, దాడి ఈశ్వరరావు, బొడ్డపాటి రాజా రావు, తత్తర అప్పారావు, వేగి దొరబాబు, బి భాగ్యలక్ష్మి, గిలకల భాస్కర్, బీసెట్టి కృష్ణప్పరావు, యల్లపు శ్రీనివాస్, దొడ్డి రమణ, దండ సాయి సిద్దు, ఒమల కాశి, కర్రి అప్పాజి, కోరుభిల్లి ఆరుద్ర, ఇంటి తాతారావు, మల్ల రామారావు, పోలమరశెట్టి శివఅప్పరావు, పలక కాసులు, దాడి రాము, రేబాక ఇంద్ర కుమార్, కోటిపల్లి శ్రీను, కోయిలాడ నాగు, ఆడారి రవికుమార్, సూరిశెట్టి వికాస్, టి ఈశ్వరరావు, జి రాంబాబు, బుద్ధ శేఖర్, బండి రాజబాబు, ఉడత రాముడు, గుడాల ఆనంద్, బండి రమేష్, బంగారపు చంటి, గుంటూరు సునీల్, వాడల సంజీవరావు, కంట పెళ్లి ప్రసాద్, బెల్లాన సూకరాజు, గిలకల అప్పారావు, గొర్రెల రవి, సమ్మంగి కనకారావు, కటారి మహేశ్వరావు, డోల కనకారావు, పెంట మధు, మరియు అధి సంఖ్యలో మహిళలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 66 వవర్ధంతి సందర్భంగా 12 వ వార్డు పెదగదిలి జంక్షన్ లోగల, అంబేద్కర్ విగ్రహానికి విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ ,10 వార్డు ఇంచార్జ్ మద్దిలరాజశేఖర్, 12వ వార్డుఅధ్యక్షుడు గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు , అక్కరబోయిన రాంబాబు, దువ్వి తాతారావు, బాలారాజు, నుకారాజు, ఈశ్వరరావు, గణేష్, రాధమ్మ, సుధాకర్ ,9,10,12,13, వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం, భీమునిగుమ్మం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలినీ పిలుపునిచ్చారు. ఆయన ఓటు అనే వజ్రాయుధం ఇచ్చారని, రానున్న ఎన్నికల్లో వైకాపా నిరంకుశ పాలనను స్వస్తి పలకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాధంసెట్టి నీలబాబు,రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పార్టీ నాయకులు బొద్దపు ప్రసాద్, పో లారపు త్రినాథ్,కొణతాల రత్న కుమారి, పెనుమత్స సాయి రాజు, యాండ్రా రామకృష్ణా,పొలిమేర ఆనంద్, పిట్ల రాజు, ఆకుల నానాజి, పోతాల శ్రీనివాసరావు, వేగి కృష్ణా,కార్యకర్తలు అభిమానులు, దళిత సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): సింహాద్రి ఎన్టీపీసీ మేనేజ్మెంట్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ. గ్రూప్ జనరల్ మేనేజర్ జి. సి. చౌక్సే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎస్ హెచ్ ఓడి, ఎగ్జిక్యూటివ్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్టిపిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మంత్రి అమర్, ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక భీమిని గుమ్మంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పాల్గొన్నారు. ముందుగా మంత్రి అమర్నాథ్ పార్లమెంట్ సభ్యులు సత్యవతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి, పార్లమెంట్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, పేదలకు దుస్తులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్స్ మందపాటి సునీత జానకిరామరాజు, జాజుల లక్ష్మీ ప్రసన్న రమేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద రవి కోరుకొండ రాఘవ, కొణతాల మురళీకృష్ణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఉన్న ప్రధాన బలం యువశక్తి

న్యూఢిల్లీ: ఎన్నికల్లో గెలిచామా? ఓడామా..? అనే విషయాలను పక్కన పెడితే.. టీడీపీ అధినేత చంద్రబాబు విజన్ మాత్రం సజీవం. ఆయన ఎక్కడున్నా.. ఏం చేసినా.. విజన్ కే చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇస్తారు. తాజాగా కూడా అదే జరిగింది.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీలో జరిగిన జి-20 అఖిలపక్ష సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు సైతం హాజరయ్యారు. ఈ సదస్సుకు.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి నాయకులు వచ్చారు. ఒక్క తెలంగాణ తప్ప!అయితే అందరిలో ఎందరు సలహాలు సూచనలు ఇచ్చారో తెలియదుకానీ.. చంద్రబాబు మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని దేశ వేదికపై సద్వినియోగం చేసుకున్నారు. జి-20 సమావేశంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు సూచనలు చేశారు.డిజిటల్ నాలెడ్జ్ అంశంపై చంద్రబాబు మాట్లాడారు. దేశ ప్రగతిపై వచ్చే 25 ఏళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అన్నారు. వచ్చే 25 ఏళ్లలో భారత్ మొదటి లేదా రెండోస్థానానికి చేరనుందని సమావేశంలో వివరించారు.దేశానికి ఉన్న ప్రధాన బలం యువశక్తి అని చెప్పిన చంద్రబాబు.. వారికి అవకాశాలు సృష్టించేలా పాలసీల రూపకల్పన జరగాలన్నారు. మానవ వనరులు నాలెడ్జ్ ఎకానమీ అనుసంధానంతో అద్భుత ఫలితాలు వస్తాయన్నారు.అనంతరం జరిగిన సమావేశాల్లో ప్రధాని మోదీ.. తెలుగుదేశం అధినేత సూచించిన డిజిటల్ నాలెడ్జ్ అంశాన్ని సమావేశంలో ప్రస్తావించారు. భేటీ తర్వాత ప్రధాని మోదీ.. తెలుగుదేశం అధినేత చంద్రబాబును పలకరించారు. సా.. ఎక్కడ ఉన్నా.. కర్పూరపు వాసనను ఎవరూ కప్పిపుచ్చలేరన్నట్లుగా.. చంద్రబాబు విజన్ కూడా అలానే ఉండని అంటున్నారు పరిశీలకులు.

పార్వతీపురంలో బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్టీ శ్రేణులతో పాటు కలిసి ఇందిరా కాలనీ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్ అంబేద్కర్ అని నినాదాలు చేయడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకు దారి చూపిన బడుగు బలహీన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 న జన్మించిన అతను ప్రముఖ న్యాయ నిపుణుడు, సంఘ సంస్కర్త మరియు స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి మంత్రివర్గంలో న్యాయ & భారత మంత్రిగా చేయడం జరిగినది అని తెలిపారు.డాక్టర్ అంబేద్కర్ కొత్తగా స్వతంత్ర భారతదేశం యొక్క పాలన కోసం రాజ్యాంగాన్ని రూపొందించే పనిలో ఉన్న ముసాయిదా కమిటీకి కూడా ఛైర్మన్‌గా ఉన్నారు అని, అంటరానివారిని ప్రధాన స్రవంతి సమాజంలో చేర్చడానికి వారి స్థితిని పెంచడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన అసక్తిగల సంఘ సంస్కర్త, అయనను భారత రాజ్యాంగ పితామహుడిగా కూడా యావత్ భారత దేశం ప్రజలు పులుచుకోవడం జరుగుతుంది అన్నారు. డాక్టర్ అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న నిద్రలోనే మరణించారు. అని, దేశం అతని దేశప్రజల పట్ల ఆయన చేసిన విశేషమైన కృషికి, భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం, భారతరత్న, మరణానంతరం 1990 సంవత్సరంలో అతనికి అందించబడింది అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీస్వరి, వైస్ చైర్మన్ కే రుక్మిణి, ఐ గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పార్వతీపురం మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

9వ మిస్టర్ ఆంధ్రా శరీర సౌష్ఠవ పోటీల విజేతీను అభినందించిన పార్వతీపురం ఎమ్మెల్యే

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 9వ మిస్టర్ ఆంధ్రా శరీర సౌష్ఠవ పోటీలు గత ఆదివారం నాడు జరగగా, ఆ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మున్సిపాలిటీ మన ప్రాంతానికి చెందిన సూరాబత్తుల కిషోర్ మిస్టర్ ఆంధ్రా టైటిల్ గెల్చుకు న్న సుభసందర్భంగా రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు విజేతకు రూ. 25 వేల నగదు, జ్ఞాపికను అందజేయగా మంగళవారం విజేత పార్వతీపురం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు నివాస క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా వాటిని ఎమ్మెల్యే విజేతకు మెడల్ వేసి అభినందించారు. మును ముందు కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలి అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలు, న్యూ ఆంధ్రా బాడీబిల్డర్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జయహో బి.సి.గర్జనకు కదలిరండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బొత్స సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖా మాత్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కో - ఆర్డినేటర్ సమీక్షలో టిక్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. వివిధ నియోజక వర్గాల నాయకులు తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏలుపు మేరకు రాష్ట్ర వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ అధ్యర్యంలో ఈ నెల 7వ తారీఖున విజయవాడ లో నిర్వహించబోయే జయహో బి.సి.గర్జనను జయప్రదం చేసేందుకు అందరూ తరలి రావాలి.మీ గ్రామం లేదా పట్టణం నుండి ఈ జయహో బి.సి.గర్జనకు విచ్చేసిన వారందరికీ అన్ని రకాల ఏర్పాట్లును ట్రాన్స్పోర్ట్ దగ్గర నుండి మీరు బస చేసి ఈ కార్యక్రమము అనంతరం మీ,మీ ప్రాంతంనకు సురక్షితముగా చేరుకొనే వరకు కావాల్సిన అన్ని (ట్రాన్స్పోర్ట్ /లాడ్జింగ్ మరియు బోర్డింగ్) మౌలిక సదుపాయాలను పార్టీ కేంద్ర కార్యాలయం సమకూరుస్తుంది. అని తెలియజేశారు.అన్ని వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం, సుస్థిరమైన అవకాశాలు నడుమ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రములో సుమారుగా 56 కుల సంక్షేమ కార్పొరేషన్లు ఏర్పరిచి వాటి కంటూ ప్రత్యేక చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి, అయా కులాల వారికి ప్రాధాన్యతను ఇవ్వటమే కాక వారి ద్వారా అయా కుల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేలా దిశా నిర్దేశం చేసిన ఘనత మన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ది అనుటలో ఏటువంటి అతిశయోక్తి లేదు. ఈ జయహో బి.సి.గర్జనకు వార్డ్ కౌన్సిలర్ నుండి మునిసిపల్ చర్మన్ వరకు వార్డ్ మెంబెర్ నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరుకు ముఖ్య నాయకులూ వరకు, పి.ఏ.సి.ఎస్ అభ్యర్థులు మరియు నామినేటెడ్ పదవీ అభ్యర్థులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఈ బృహత్తర కార్యక్రమానికి తప్పక వచ్చి విజయవంతం చేయాలి.

ఆర్థికాభున్నతికి తోడ్పడాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఆర్థికాభున్నతికి బ్యాంకులు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బ్యాంకర్లను ఆదేశించారు. బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్థిక ప్రగతి రావాలని ఇందుకు బ్యాంకులు సానుకుల దృక్పథంతో ఉండాలని పేర్కొన్నారు. రుణాల మంజూరు వేగవంతం చేయాలని ఔత్సాహికులను ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు బ్యాంకుల సేవలు దగ్గర చేయాలని ఆయన సూచించారు. సంబంధిత శాఖలు సైతం యూనిట్ల ఏర్పాటులో జాప్యం చేయరాదని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులను సకాలంలో గుర్తించి బ్యాంకుల నుండి రుణాలు మంజూరుకు సమన్వయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పాడి ఆవుల యూనిట్లు, చేపల యూనిట్లను ఏర్పాటు చేయడంలో సంబంధిత శాఖలు వేగంగా స్పందించాలని ఆయన అన్నారు. రైతుల ఆదాయం పెరగాలని కుటుంబాలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. స్టాండ్ అప్ ఇండియా, స్వనిధి, పి.ఎం.ఇ.జి.పి తదితర కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు సెప్టెంబరు నెలాఖరుకు రూ.186.43 కోట్లు లక్ష్యం కాగా రూ.113 కోట్లను, ప్రాధాన్యత లేని రంగాలకు రూ.39 కోట్లకు గాను రూ.41 కోట్లను వెరసి రూ.225.59 కోట్లకు గాను రూ.154 కోట్లను రుణాలుగా అందించడం జరిగిందని వివరించారు. ఇందులో వ్యవసాయానికి రూ.106 కోట్లకు గాను రూ.63 కోట్లను అందించడం జరిగిందని ఆయన చెప్పారు. జియ్యమ్మ వలస, కొమరాడ, కురుపాం, పాచిపెంట, భామిని మండలాల్లో జనాభాకు తగిన విధంగా బ్యాంకింగ్ సేవలు అందించుటకు ఆరు శాఖలను ఏర్పాటు చేయాల్సి ఉందని, బ్యాంకు నియంత్రణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జగనన్న తోడు పథకం క్రింద 4,868 దరఖాస్తులు అందాయని వాటిలో 3,887 మంజూరు అయ్యాయని తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు అదనంగా రూ.35 వేలు రుణంగా మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నాగ ప్రవీణ్, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి నాగార్జున, ఎస్.బి.ఐ, యు.బి.ఐ, ఎపిజివిబి కంట్రోలర్లు వరునగా వెంకటేష్ దేశాయ్, సభ్యసాచి దాస్, బి.రాఘవేంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఏ. ఈశ్వర రావు, జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారాం, సంబంధిత అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): దేశ పాలకులు, అధికారులు, పౌరులు అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, పరమేశ్వర అజయ్ తదితరులు అన్నారు. మంగళవారం దాదాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డు లోని కోర్టు జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం అంబేద్కర్ కలలుగన్నారన్నారు. ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలు లేని సమాజం కోసం కృషి చేశారన్నారు. అటువంటి అంబేద్కర్ కలలు సహకారం చేయాలన్నారు. భారతదేశ ప్రజలు ఇంత క్షేమంగా ఉండగలుగుతున్నారంటే అది అంబేద్కర్ చలవే అన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాడని అందరివాడు అన్నారు. ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంటరానితనం రూపుమాపేందుకోసం ఎంతో కృషి చేశాడు అన్నారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి రాజ్యాంగ శిల్పిగా చరిత్రకి ఎక్కారన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాల్లో పరిశోధనలు చేసి న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేసి సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన మహా నాయకుడు దాదాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి నాయకుడిని అందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలు నెరవేర్చాలన్నారు.

పతాక నిధికి విరాళం అందించిన జిల్లా కలెక్టర్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సాయుధ దళాల పతాక నిధికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విరాళాలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయుధ దళాల పతాక దినోత్సవం 2022లోభాగంగా పతాక నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం లాంఛనంగా ప్రారంభించారు. పతాక నిధి ఫ్లాగ్ ను జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణా రావు జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షలో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తుందని ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్, చైనా యుద్ధ సమయాలలోను, కార్గిల్ పోరాటం, ముంబాయి తాజ్ హోటల్ దురాక్రమణ సమయంలోను, ప్రకృతి వైపరీత్యాల సమయంలోను సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు, జాతి యావత్తు గర్విస్తుందని అన్నారు. ఎంతో మంది సైనిక సోదరులు దేశ రక్షణకు తమ ప్రాణాలు అర్పించి ఉన్నారని, వారికి ఎంతో ఋణపడి ఉన్నామని ఆ సాహసోపేత వీర జవానులకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతనిచ్చుటకు సాయుధ దళాల పతాకదినోత్సవం ఈ నెల 7వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. పతాక నిధికి వివిధ విరాళాలు అందించాలని జిల్లాలోని పౌరులను, వ్యాపార వేత్తలను, పారిశ్రామికవేత్తలు తదితర వర్గాలను కలెక్టర్ కోరారు. "మీరు అందించే విరాళాలను, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, విజయనగరం వారి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతా : 52065221666, IFSC Code: SBIN0020931, MICR No.535002017 లో గాని డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, విజయవాడ పేరున చెక్కు లేదా డ్రాఫ్ట్ తీసి జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం, విజయనగరంకు సమర్పించాలని ఆయన సూచించారు. కోరుచున్నాను. సాయుధ దళాల పతాకదినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీన యస్.సి.సి విద్యార్థులు వివిధ ప్రాంతాలకు వచ్చి విరాళాలు స్వీకరిస్తారని, వారికి పతాక నిధి విరాళాలను వివిధిగా అందించి మాజీ సైనికుల సంక్షేమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పతాక నిధికి అందించే విరాళాలకు 80(జి)(5)(vi) ప్రకారం ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్యా అధికారి జె. వెంకటరావు, మాజీ సైనికుల సంక్షేమ ప్రతినిధి కోరాడ నారాయణ రావు, శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్. సి.సి కెడెట్లు టి.చంద్ర శేఖర తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోరుకున్న వ్యక్తి అంబేద్కర్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పేదలందరూ అభివృద్ధి కావాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ,అందులో భాగమే రిజర్వేషన్లు కూడా అని జన విజ్ఞాన వేదిక నాయకులు, పంచాయతీ రాజ్ ఎస్. ఈ. డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణ జి అన్నారు.

అంబేద్కర్ అరవై అరవ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం లోని సాయిరాం డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.రత్న కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కృష్ణజి మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశ ప్రజలంతా ప్రజాస్వామ్య బద్దంగా, ఆర్థిక పరంగా, సమానంగా ఉండాలన్న ఉద్దేశ్యం తోనే రాజ్యాంగాన్ని రాసారని ,దానిని సక్రమంగా అమలు చేయించుకోవాల్సిన భాధ్యత ప్రజలదేనని అన్నారు. రాజ్యాంగం అమలు కోసం ప్రభుత్వం పై నేటితరం యువత వత్తిడి తేవాలని అన్నారు.తన ప్రసంగాలతో ,రచనలతో అంబేద్కర్ ప్రజలను చైతన్యం చేసారని కొనియాడారు.

ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరినాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్ని అవమానాలు, అవరోధాలు ఎదురైన ధైర్యంగా లక్ష్యం వైపు పయనించారని అన్నారు. అంబేద్కర్ గొప్ప చదువరి అని అని కొనియాడారు. ప్రతీ విద్యార్థి నిరంతరం పుస్తక పఠనం చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక కార్యనిర్వాహక కార్యదర్శి పాలక రంజత్ కుమార్ మాట్లాడుతూ "కులం, మతం అనే పునాదుల పైన ఒక నీతిని గాని ,జాతిని గాని నిర్మించ లేమని అంబేద్కర్ అన్నారని తెలిపారు. కుల తత్వానికి, మత తత్వానికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని, సైన్స్ ను ప్రచారం చేయాలని కోరారు.ఇంకా ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు వి.వి గంగాధరరావు, డి.చంద్ర మౌళి ,ఫ్రీడ్, ఎ.ఫ్రూక్, జి.చంద్ర మౌళి కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గృహనిర్మాణ ప్రగతిపై కలెక్టర్ ఆగ్రహం

విజయనగరం, డిసెంబరు 06 : గుంకలాం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ ఎ.సూర్యకుమారి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె మంగళవారం ఆకస్మికంగా కాలనీని సందర్శించారు. ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా కాంట్రాక్టుకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుండటంపై, సంబంధిత ప్రాజెక్టు మేనేజరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మేస్త్రీలను, పనివారిని ఎక్కువమందిని వినియోగించి, ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇటుకల తయారీ యూనిట్‌లో ఉత్పత్తి పెంచాలని, నాణ్యత ఎక్కడా తగ్గకుండా చూడాలని సూచించారు. కాలనీలో పునాదుల స్థాయిలో నిలిచిపోయిన ఇళ్లపై, గృహనిర్మాణ శాఖాధికారులను ప్రశ్నించారు. వాటిని వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. దీనికోసం వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని, వారి ద్వారా, లబ్ధిదారులను చైతన్య పరచాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి ఎన్‌వి రమణమూర్తి, డిఇ రంగారావు, ఎఈ శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కె.నాగరాణికి పీహెచ్‌డీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.నాగరాణి సిద్ధాంత వ్యాసం ''ఎఫెక్ట్ ఆఫ్ డిఫరెంట్ హెర్బల్ ఎక్స్‌ట్రాక్ట్స్ ఆన్ మెటబాలిక్ ఎంజైమ్స్ ఇన్వాల్డ్ ఇన్ గ్లూకోజ్ హోమియోస్టాసిస్ అండ్ ఇట్స్ కొరిలేషన్ విత్ యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీస్ ఇన్ ఎస్‌టిజడ్ ఇండ్యూస్డ్ డయాబెటిక్ ర్యాట్స్'' జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశి విభాగంలో లభించినది. కె.నాగరాణి తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్‌లోని ఫార్మాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.కె.ఈశ్వర్ కుమార్ గారి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సేవలను మరింత విస్తృతం చేయాలి

విజయనగరం: సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. గంట్యాడ మండలం కొర్లాం గ్రామ సచివాలయాన్నిమంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న ఎంఎల్‌ఎస్, సాధారణ ఓటర్ల నమోదును పరిశీలించారు. ఎంఎల్‌ఎస్ ఓటర్లు దరఖాస్తు చేసుకున్న వారితో మాట్లాడారు. అర్హత ఉన్నవారందరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. 17 ఏళ్ల వారినుంచి కూడా ఓటుకోసం దరఖాస్తు స్వీకరించాలని సూచించారు. మరణించిన, వలస వెళ్లిపోయిన వారిని, వివాహం అయి అత్తవారింటికి వెళ్లిపోయిన వారిని జాబితాలో నుంచి తొలగించి, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని సూచించారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. వెలుకు కనీసం 250 సేవలను అందించాలని సూచించారు. విద్యుత్ బిల్లులను కూడా సచివాలయాల్లో చెల్లించేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. స్పందన వినతులను పరిశీలించారు. గృహనిర్మాణంపై ప్రశ్నించారు. అర్హత ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేసి, వెంటనే ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో శాలూర్ సర్వశుకుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎయిమ్స్ సర్వర్‌పై సైబర్ దాడిలో తెరపైకి చైనా పాత్ర..!

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎయిమ్స్‌కు చెందిన సర్వర్లపై సైబర్ దాడి జరిగిన విషయం తెలిసిందే. హాంకాంగ్‌లోని రెండు ఈ మెయిల్ ఐడీల నుంచి ఈ సైబర్ దాడి జరిగినట్లు గుర్తించారు. ఈ రెండు మెయిల్స్‌కు సంబంధించి ఐపీ అడ్రసులను గుర్తించగా.. ఇందులో చైనా పాత్ర తెరపైకి వస్తున్నది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ స్టాటజిక్ ఆపరేషన్స్ దర్యాప్తులో ఈ విషయం వెల్లడైంది. ఢిల్లీ పోలీసులు ఇందు కోసం గుజరాత్ సైన్స్ యూనివర్సిటీ సహకారం తీసుకుంటున్నారు. కేసుకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే ఐఫిఎస్‌ఓ బృందం సూరత్‌తో పాటు ముంబయికి బయలుదేరాయి.అయితే, సైబర్ దాడికి పాల్పడిన వ్యక్తులు ఇంకా డబ్బు డిమాండ్ చేయలేదని స్పెషల్ సెల్ సీనియర్ అధికారులు పేర్కొంటుండగా.. రూ.200కోట్ల వరకు డిమాండ్ చేశారనే ప్రచారం జరుగుతున్నది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వైద్య సంస్థ ఎయిమ్స్‌పై గత నెల 23న సైబర్ దాడి జరిగిన విషయం విదితమే. ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలకు మొదట సాంకేతిక సమస్యలుగా భావించారు. ఆ తర్వాత ఎయిమ్స్ సర్వర్స్ యాంటీవైరస్ లైసెన్స్ గడువు ముగిసిపోయింది. ఎయిమ్స్‌లోని నాలుగు సర్వర్లు, రెండు అప్లికేషన్ సర్వర్లు, ఒకటి డేటాబేస్, మరొకటి బ్యాకప్ సర్వర్ సైబర్ దాడికి గురయ్యాయి. కేసు నమోదు చేసి అనంతరం స్పెషల్ సెల్ దర్యాప్తు ప్రారంభించింది. రెండు మెయిల్ ఐడీల నుంచి సర్వర్లపై సైబర్ దాడి జరిగిందని దర్యాప్తులో తేలింది.విచారణలో వీటి మూలాలను చైనాలో ఉన్నట్లు గుర్తించారు. 146.196.54.222 ఐపీ సంబంధించిన అడ్రసును హాంకాంగ్‌కు చెందిన గ్లోబల్ నెట్‌వర్క్‌దిగా గుర్తించామని, ఇందులో చైనా పాత్ర ఉండవచ్చని ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. మరో వైపు స్పెషల్ సెల్ ఎయిమ్స్ సర్వర్ ఇమేజింగ్‌ను గాంధీనగర్‌లోని గుజరాత్ సైన్స్ యూనివర్సిటీకి పంపింది. సర్వర్ ఇమేజింగ్ పరిశీలించిన తర్వాత పరిస్థితి తెలుస్తుందని స్పెషల్ సెల్ అధికారులు తెలిపారు. ఎయిమ్స్‌లో 50 సర్వర్లు ఉండగా.. నాలుగు సైబర్ దాడికి గురయ్యాయి.

వెంకటగిరి కాదు ఆత్మకూరు నుంచి పోటి చేస్తా: ఆనం

అమరావతి: నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చెస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపధ్యంలో పెద్దయన ఒక క్లారిటీ అయితే వైసీపీలో నెల్లూరు రాజకీయ నేత కలం ఎవుడూ రేపుతూనే ఉంటారు. ఆయన మాట్లాడరు కాని ప్రచారం అయితే చాలానే జరుగుతూ ఉంటుంది. కాంగ్రెస్ టీడీపీ రాజకీయాలలో పనిచేసిన ఆనం వైసీపీలో ప్రస్తుతం ఉన్నారు. ఆయన వెంకటగిరి నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. మంత్రి పదవి గ్యారంటీ అనుకుంటే జగన్ షాకిచ్చారు. నాటి నుంచి ఆయన అన్యమనస్కంగానే పార్టీలో ఉంటున్నారు అన్నది ప్రచారం లో ఉన్న విషయం.ఎప్పటికపుడు ఆనం టీడీపీలో చేరిపోతారు అని వార్తలను మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటు సోషల్ మీడియా కూడా వండి వార్చేస్తూంది. ఈ నేపధ్యంలో ఆనం వారు లెటెస్ట్ గా మీడియాకు ఒక క్లారిటీ ఇచ్చేశారు. తాను అయిదేళ్ళ పాటు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేని అని ఆయన చెప్పడం విశేషం. తన మీద మీడియాలో వస్తున్న వార్తలు అన్నీ వేరే విధమైన ఆలోచనలు చేసే వారి పనే అన్నట్లుగా మాట్లాడారు.

తాను వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా చివరి రోజు వరకూ పనిచేస్తాను అని చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడ నుంచి పోటీ చేయాలి అన్నది జగన్ నిర్ణయిస్తారని ఆయన చెప్పడం మీద. తన నాయకత్వంలో వెంకటగిరిలో వైసీపీ పార్టీ పనిచేస్తాందని ఆయన బల్లగుద్ది మరీ చెప్పారు. తనకు వేరే ఆలోచనలు లేవని అలా ఉన్న నాడు ముందుగా కాగితం మీద రాసి ఆ తరువాత తానే దాన్ని చెబుతాను అని ఆనం చెప్పడమూ గమనార్హం.అంటే తనకు వేరే ఆలోచనలు లేవు అని ఖండించి ఊరుకోకుండా ఉంటే చెబుతాను అని ఒక సంకేతం ఆనం ఇచ్చారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఇక ఆనం వెంకటగిరి నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపధ్యంలో పెద్దయన ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. అయితే ఆ క్లారిటీ ఏడాదిన్నరలో జరగబోయే ఎన్నికల వరకూ మాత్రమే.

ఆయన చెప్పినట్లుగా అంతవరకూ తాను వైసీపీ ఎమ్మెల్యేను అన్నారు. ఇక ఎక్కడ నుంచి పోటీ చేయించాలో జగన్ ఇష్టమన్నారు. అలా బంతిని జగన్ కోర్టులో ఆనం వేసి ప్రస్తుతానికి ఈ ప్రచారానికి బ్రేకులు వేశారు. అదే టైం లో ఊహాగానాలకు అవకాశాలూ ఇచ్చారు. ఏది ఏమైనా నెల్లూరు పెద్దాయన కదా. ఆయన రాజకీయ అనుభవం ముందు ఏ ప్రచారం అయినా దొల్లాగా కొట్టుకుపోవడమే కదా జరిగేది. సో ఇపుడు అంతా ఆలోచించరే 2024 ఎన్నికల ముందు ఆనం ఏ పార్టీలో చేరుతారు అని. ప్రస్తుతానికి మాత్రం ఆనం వైసీపీయే అని ఆయన చెప్పేరు కాబట్టి మీడియా వేరే రకంగా ప్రచారం మొదలెట్టాలన్న మాట.

'మహిళలపై సైబర్ దాడులు మరియు సైబర్ మోసాలను ఎదుర్కోవడం' అను అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో అలూమ్ని ఆడిటోరియం నందు 'మహిళలపై సైబర్ దాడులు మరియు సైబర్ మోసాలను ఎదుర్కోవడం' అను అంశంపై జెఎన్‌టియుకె డైరెక్టరేట్ ఎంపవరింమెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ ఆధ్వర్యంలో డిజిటల్ మానిటరింగ్ సెల్ (డిఎంసి) మరియు కాకినాడ జిల్లా పోలీసు విభాగం వారి సహకారంతో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, ఐపిఎస్ గారు విచ్చేయగా గౌరవ అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ పి.శ్రీనివాస్ గారు, విశిష్ట అతిథిగా గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు గారు వేదికనలంకరించారు. సదస్సుకు

ఎంపవరింమెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణి అధ్యక్షత వహించి స్వాగతం పలుకగా డిజిఎల్ మానిటరింగ్ సెల్ (డిఎంసి) స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఏ.ఎన్.ఎన్.చక్రవర్తి కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఈ నేపధ్యంలో ముఖ్యఅతిథి జిల్లా ఎస్పీ శ్రీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, ఐపిఎస్ గారు మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకుని సైబర్ మోసాల బారి నుండి సురక్షితంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలు ఎక్కువగా మొబైల్ ఫోన్‌ల ద్వారానే జరుగుతున్నాయని, సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటపుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.

జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో అధిక శాతం మంది సైబర్ దాడులకు గురవుతున్నారని, సామాజిక మాధ్యమాలలో మరియు మొబైల్ ఫోన్‌లకు వచ్చే లింక్‌లను పరీక్షించడం వంటివి చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ సైబర్ మోసాల బారిన పడకుండా జెఎన్‌టియుకె డైరెక్టరేట్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ ఆధ్వర్యంలో సిబ్బందికి మరియు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్‌లలో ఇంటర్నెట్ వినియోగించేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

అనంతరం అతిథులను ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, ఓఎస్‌డి ప్రొ.డి.కోదేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆశా వర్కర్స్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పార్వతిపురం మండలం దోకిశిల పిహెచ్చిలో రాష్ట్ర మహాసభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆశా వర్కర్స్ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వేతనాలు పెంచాలని పని భారం తగ్గించి వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని సిఐటియు నాయకులు ఇందిర అన్నారు 12వ తేదీ ఉదయం 10 గంటలకు విజయనగరం రైల్వే స్టేషన్ నుండి భారీ ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు అనంతరం మెడికల్ ఆఫీసర్ కి 12వ తేదీ సెలవు ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో విజయ ,రమణమ్మ, లీలారాణి ,పుష్ప, రజిని తదితరులు పాల్గొన్నారు.

VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035

I. ANDHRA PRADESH
1. Saptarushi charitable trust
2. Simhachalam
3. Annavaram
4. Yanam
5. Murumulla
6. Amalapuram
7. Ravulapalem
8. Eluru
9. Vijayawada
10. Srisailam
11. Karnool
12. Mahanandi
13. Yaganti
14. Mantralaya
15. Ahobilam
16. Nellore
17. Srikalahasti
18. Tirupathi
19. Kanchipuram
20. Eluru
21. Arunachalam
22. Chidambaram
23. Jambukeswar
24. Koyambathur

II. KERALA
25. Palakkad
26. Kalady

III. KARNATAKA
27. Sringeri
28. Murudeswar
29. Shivamogga

IV. MAHARASHTRA
30. Kolhapur
31. Mahabaleswar
32. Pune
33. Bheemashankar

V. MADHYAPRADESH
34. Maheswar
35. Omkareswar
36.Ujjain

VI. GUJARAT
37. Bhavnagar
38. Somanath
39. Dwaraka
40. Nageswar

VII. RAJASTAN
41. Udaypur
42. Jaipur

VIII. HARYANA
43. Brahmasarovar
44. Kurukshetra

IX. JAMMU&KASHMIR
45. Shankaracharya hills
46. Anantnag
47. Sindhuriver
48. Dal Lake
49. Kheer Bhavani Temple
50. Sringeri Constructed temple
51.Lalchowk

X. HIMACHAL PRADESH
52. Dharmasala

XI. UTTARAKHAND
53. Haridwar
54. Rishikesh
55. Joshimath
56. Jageswar

XII. UTTARA PRADESH
57. Naimisharanya
58. Ayodhya
59. Prayagraj
60. Mirzapur
61. Varanasi

XIII.CHATTISGARH
62. Amarkantak
63. Bilaspur
64. Raipur

XIV. ODISHA
65. Bhuvaneswar
66. Konark
67. Puri

XV. ANDHRAPRADESH
68. Sompeta
69. Itchapuram
70. Srikakulam
71. Vijayanagaram
72. Visakhapatnam

Organaised by
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Contact +91 94923 41294

VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035
ROUTE MAP & DAY TO DAY SCHEDULE

S.No	Temples& Spiritual places	Spiritual Activites	Day & Date
1.	Saptarushi charitable trust Simhachalam, Annavaram	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day1 21.12.2022 Wednesday
2.	Yanam, Murumulla Amalapuram, Ravulapalem	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day2 22.12.2022 Thursday
3.	Eluru, Vijayawada	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day3 23.12.2022 Friday
4.	Srisailam,Mahanandi, Yaganti,Mantralaya,Karnool	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day4 24.12.2022 Saturday
5.	Ahobilam, Nellore, Srikalahasti	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day5 25.12.2022 Sunday
6.	Tirupathi, Kanchipuram	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day6 26.12.2022 Monday
7.	Velluru, Arunachalam, Chidambaram	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day7 27.12.2022 Tuesday
8.	Jambukeswar, Koyambathur Palakkad, Kalady	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day8 28.12.2022 Wednesday
9.	Sringeri, Murudeswar, Shivamogga	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day9 29.12.2022 Thursday
10.	Kolhapur, Mahabaleswar, Bheemashankar	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day10 30.12.2022 Friday
11.	Maheswar, Omkareswar, Ujjain	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day11 31.12.2022 Saturday
12.	Nishkalnk(Bhavnagar)	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day12 01.01.2023 Sunday
13.	Somanath, Dwaraka, Nageswar	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day13 02.01.2023 Monday
14.	Udaypur	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day14 03.01.2023 Tuesday
15.	Jaipur	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day15 04.01.2023 Wednesday
16.	Brahmasarovar, Kurukshetra	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day16 05.01.2023 Thursday
17.	Jammu	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day17 06.01.2023 Friday

for more details 9492341294

VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035
ROUTE MAP & DAY TO DAY SCHEDULE

S.No	Temples& Spiritual places	Spiritual Activites	Day & Date
18.	Shankaracharya hills, Dal Lake Anantnag,Sindhuriver	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day18 07.01.2023 Saturday
19.	Kheer Bhavani Temple, Lalchowk,Sringeri Constructed temple	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day19 08.01.2023 Sunday
20.	Dharmasala	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day20 09.01.2023 Monday
21.	Haridwar, Rishikesh	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day21 10.01.2023 Tuesday
22.	Joshimath	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day22 11.01.2023 Wednesday
23.	Jageswar	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day23 12.01.2023 Thursday
24.	Naimisharanya, Ayodhya	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day24 13.01.2023 Friday
25.	Prayagraj, Mirzapur, Varanasi	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day25 14.01.2023 Saturday
26.	Amarkantak, Bilaspur	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day26 15.01.2023 Sunday
27.	Raipur	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day27 16.01.2023 Monday
28.	Bhuvaneswar, Konark	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day28 17.01.2023 Tuesday
29.	Puri	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day29 18.01.2023 Wednesday
30.	Sompeta, Itchapuram	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day30 19.01.2023 Thursday
31.	Srikakulam, Vijayanagaram	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day31 20.01.2023 Friday
32.	Visakhapatnam, saptarushi vedapatasala	Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's	Day32 21.01.2023 Saturday

for more details 9492341294

జొన్న పిండితో వంటలు

జొన్న పిండితో వంటలు.. ఆరోగ్యానికి చాలా మంచిది..

జొన్నల వెజబేబుల్ చిల్లా..

కావాల్సిన పదార్థాలు.. అరకప్పు జొన్నపిండి, అరకప్పు గోధుమపిండి, చిన్న ముక్క అల్లం, 1 ఉల్లిపాయ, 1 టమాట, 1 టేబుల్ స్పూన్ కారంపొడి, 1 స్పూన్ ధనియాలపొడి, అర స్పూన్ మిరియాలు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ ఆలివ్ ఆయిల్, అవసరమైనంత నీరు.

తయారీ విధానం.. ఓ గిన్నె తీసుకుని అందులో జొన్న, గోధుమ పిండి, అల్లం తరుగు, ఉల్లిపాయ, టమాట్ వేసి కలపాలి. తర్వాత అన్ని మసాలాలు వేయండి. చిల్లా కోసం పిండిని కలిపాలి. ఇది మరీ మందంగా, మరీ పల్చగా లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు పాన్ వేడి చేసి కొంచెం ఆలివ్ ఆయిల్ వేయాలి. నూనె వేడి చేసి పిండిని వేసి ఓ చెంచా పిండి వేసి ఊతప్పంలా చేసి గోల్డెన్ కలర్ వచ్చే వరకూ రెండువైపులా ఉడికించి వేడివేడిగా సర్వ్ చేయండి.

జొన్న, రాగి పరాటా..

కావాల్సిన పదార్థాలు..

2 టేబుల్ స్పూన్ల జొన్న పిండి, 2 టేబుల్ స్పూన్ల రాగి పిండి, 2 టేబుల్ స్పూన్ల సోయా పిండి, 1 స్పూన్ మెంతులు, అరటీస్పూన్ వాము, అర టీ స్పూన్ పసుపు, 1 టేబుల్ స్పూన్ కారం, అర స్పూన్ ఉప్పు, వంటకి సరిపడా ఉప్పు.

తయారీ విధానం.. ఓ గిన్నెలో పదార్థాలన్నీ వేసి కలపండి. నిదానంగా నీరు పోసి అన్నింటిని మెత్తగా పిండిలా చేసుకోవాలి. పిండిని ముద్దల్లా చేసి వాటిని పరాటాల్లా చేయాలి. నాన్ స్టిక్ తవాపై నూనె వేసి వీటిని గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకూ రెండు వైపులా ఉడికించండి.

జొన్న ఉప్మా..

కావాల్సిన పదార్థాలు..

2 టేబుల్ స్పూన్ల ప్రొసెస్డ్ ఆయిల్, 1 స్పూన్ మినపప్పు, 1 కప్పు జొన్న పిండి, 1 స్పూన్ ఆవాలు, పావు టీస్పూన్ ఇంగువ, అరకప్పు ఉల్లిపాయ తరుగు, అరకప్పు పచ్చి బఠానీలు, 2 టేబుల్ స్పూన్ల కొత్తిమీర తరుగు, కొద్దిగా కరివేపాకు, అరకప్పు సెమోలినా, 2 టేబుల్ స్పూన్ల మిర్చి వెల్లుల్లి పేస్ట్, అర స్పూన్ ఉప్పు, 2 కప్పుల నీరు.

తయారీ విధానం.. ఓ పాన్ తీసుకుని నూనె వేయండి. అది వేడయ్యాక ఆవాలు, మినపప్పు వేయండి. తర్వాత ఇంగువ, కరివేపాకు వేసి మీడియం మంటపై కొన్ని సెకన్ల పాటు ఫ్రై చేయాలి. ఇప్పుడు ఉల్లిపాయ తరుగు వేసి మరికాసేపు వేయించాలి. సెమోలినా, జొన్న పిండి వేసి కలుపుతూ ఉండాలి. తర్వాత పచ్చి బఠానీ, మిర్చి వెల్లుల్లి పేస్ట్, కొత్తిమీర తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి. నీరు ఇంకేవరకూ ఉడికించాలి. వేడివేడిగా వడ్డించండి.

జొన్న అట్టు..

2 కప్పుల జొన్న పిండి, 1 కప్పు బెల్లం, 3 టేబుల్ స్పూన్ల నెయ్యి.

తయారీ విధానం.. ఓ కడాయి తీసుకుని నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో జొన్నపిండి వేసి డ్రై రోస్ట్ చేయాలి. జొన్న పిండి ఫ్రై అయ్యాక బెల్లం వేసి కరిగే వరకూ కలుపుతూనే ఉండాలి. మంటను ఆపేసి చల్లారాక చేతికి నెయ్యి రాసి లడ్డూల్లా చేయాలి.

ఈ పాలు తాగితే.. బ్రెయిన్ షార్ప్ అవుతుంది..!

పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే చిన్నా, పెద్దా... అందరూ క్రమంతప్పకుండా పాలు తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తూ ఉంటారు. పాలలో పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్ పాంథొనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డీ, బీ6 లాంటి పోషకాలుంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కేవలం పాలు తాగితేనే మన శరీరానికి అనేక పోషకాలు అందుతాయి. పాలలో సొంపు వేసుకుని తాగితే.. దాని శక్తి పెరుగుతుంది. పాలు, సొంపు కాంబినేషన్ మెదడు మేలు చేస్తాయని, శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. సొంపు పాలు తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి?

సొంపు పాలు

ఎలా తయారు చేసుకోవాలి..? ఒక చిన్న చెంచా సొంపు గింజలు తీసుకోండి. తర్వాత 1 గ్లాసు పాలలో వేసి మరిగించండి. ఆ తర్వాత బేస్‌కు అనుగుణంగా తేనె, బెల్లం యాడ్ చేసుకోవచ్చు. అంతే.. టేస్టీ టేస్టీ సొంపు పాలు రెడీ.

బ్రెయిన్ షార్ప్ అవుతుంది.. సొంపులో విటమిన్-సి, క్వెర్సెటిన్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి బ్రెయిన్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీని కారణంగా, మెదడు చాలా కాలం పాటు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలు రాత్రి పడుకునే ముందు తాగితే బ్రెయిన్ షార్ప్ అవుతుంది, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఈ పాలు పిల్లలకు ఇస్తే ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు.

చెత్త తొలగుతుంది.. సొంపు గింజల్లో డీటాక్సిన్ గుణాలు ఉన్నాయి. ఇవి రక్తం నుంచి విష పదార్థాలను తొలగించడంలో సహాయపడతాయి. సొంపు పాలు తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీరం నుంచి వ్యర్థ పదార్థాలు తొలగడం వల్ల.. ఉర్జవ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ పాలు తాగితే మంచిది.

ప్రశాంతంగా నిద్రపోతారు.. రాత్రిపూట సొంపు పాలు తాగితే.. ప్రశాంతంగా నిద్ర పడుతుంది. మనస్సు, శరీరం విశ్రాంతి పొందాలంటే 7-8 గంటల మంచి నిద్ర అవసరం. ఇది మీ ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం ఇస్తుంది.

స్టామినా పెరుగుతుంది.. రోజూ సొంపు పాలు తాగితే.. స్టామినా పెరుగుతుంది. సొంపు కండరాలను బలోపేతం చేస్తుంది. మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ పాలు తాగితే మంచి రిజల్ట్ ఉంటాయి.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయి.. ఎముకలు, దంతాలను బలపరుస్తాయి. పాలలో ప్రోటీన్, కాల్షియం ఉంటుంది. దీనికి సొంపు కలపడం వల్ల పాసియానికి ఆరోగ్యకరంగా తయారుఅవుతుంది. సొంపులో కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియంలు పుష్కలంగా ఉంటాయి. ఇది దంతాలు, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ములగితో.. ఈ కాంబినేషన్స్ అసలు తీనకూడదు..!

ఈ సీజన్‌లో ములగి ఎక్కువగా దొరుకుతుంది. దీంతో వైరైటీ వంటకాలు తయారు చేయవచ్చు. ములగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ములగని చేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. ములగిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ములగిలో విటమిన్ ఎ, బీ6, ఇ, కె, ఫైబర్, జింక్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జరన్, మాంగనీస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. దీనిలో కాటెచిన్స్, పైరోగల్లోల్, వెనిలిక్ యాసిడ్, ఫినోలిక్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ సీజన్‌లో మన డైట్‌లో ములగిని తరచుగా తీసుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుందని, అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేద డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. కానీ, కొన్ని కాంబినేషన్స్‌తో ములగిని తీసుకుంటే.. ప్రాణాంతకం కావచ్చని అన్నారు.

పాలతో వద్దు.. ములగిని తిన్న తర్వాత.. పాలు తాగకూడదని డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. ఈ కాంబినేషన్ తీసుకుంటే.. చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ మీరు చర్మ సమస్యతో బాధపడుతుంటే.. ఆవి తగ్గడానికి ఎక్కువగా సమయం పడుతుంది.

ఫీర్.. మీరు ములగితో చేసిన ఏదైనా వంటకం తినే ముందు, ఆ తర్వాత.. పాలతో చేసిన ఫీర్‌ను ఎప్పుడూ తినకూడదూ. దీని కారణంగా స్కిన్ రాషెస్, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కారకాయతో కలపొద్దు.. చలికాలంలో ఎక్కువగా తినే కూరగాయల్లో కాకరకాయ కూడా ఒకటి. అయితే.. ములగిని, కాకరకాయ కాంబినేషన్ ఎప్పుడూ, తినకూడదని గుర్తుంచుకోండి. ఈ రెండూ కలిపి తింటే.. శ్వాస సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. రాత్రిపూట ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.

ఆరెంజ్.. శీతాకాలంలోల ఆరెంజ్ ఎక్కువగా దొరుకుతుంది. ఆరెంజ్‌ను చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. ఆరెంజ్, ములగిని మంచి కాంబినేషన్ కాదని డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. ఈ రెండు కలిపి తింటే.. మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ కాంబినేషన్ వల్ల.. కడుపుకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి.

టీతో కలపొద్దు.. టీ తాగిన తర్వాత/ముందుగానీ... ములగిని తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కాంబినేషన్ మలబద్ధకం, ఎసిడిటీ సమస్యలకు దారి తీస్తుంది. ములగిని ప్రభావం చల్లగా ఉంటుంది, టీ ఎక్కిత్ వేడిగా ఉంటుంది. రెండూ ఒకదానికొకటి పూర్తిగా వ్యతిరేకం. దీని కారణంగా సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కీరాతో వద్దు.. చాలా మంది కీరా, ములగిని కలిపి సలాడ్‌లో తింటూ ఉంటారు. కానీ.. కీరా, ములగిని కలిపి తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. కీరాలో ఆస్కార్బేట్ ఉంటుంది.. ఇది విటమిన్ సీ ని గ్రహిస్తుంది. దీని వల్ల ములగిలోని విటమిన్ సీని శరీరం గ్రహించదు.

పనీర్.. ములగిని, పనీర్... రెండు కలిపి తీసుకోకూడదు. ఈ కాంబినేషన్ కారణంగా.. చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

చలికాలంలో ఈ జ్యూస్ తాగితే చాలు ఎలాంటి అనారోగ్య సమస్యలూ ఉండవు

మారుతున్న కాలంలో జలుబు మరియు దగ్గు చాలా సాధారణం. శీతాకాలంలో (శీతాకాలంలో) తరచుగా అనారోగ్యం (అనారోగ్యం). రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. వ్యాధులు త్వరగా సంక్రమిస్తాయి. ఏదైనా వ్యాధిని నివారించడంలో రోగనిరోధక శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అదనంగా, మంచి ఆహారం మరియు వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

ఆరోగ్య సంరక్షణ అనేక సవాళ్లను కలిగిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో. ఈ సమయంలో మీకు వివిధ ఆరోగ్య సమస్యలు ఉండవచ్చు. అనేక ఆరోగ్య సంరక్షణ సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నీ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్‌తో తగ్గించవచ్చు. ఇతర వాతావరణ మార్పుల మాదిరిగానే, మనం చల్లని వాతావరణం గురించి తెలుసుకోవాలి.

శీతాకాలంలో సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడం చాలా అవసరం. కాబట్టి మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. అందుకు మనం కృషి చేయాలి. అందులో ఒకటి క్యారెట్ జ్యూస్ తీసుకోవడం. వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్లను దూరం చేయడానికి, ఆరోగ్యంగా మరియు చెక్కగా ఉండటానికి మరియు జీవక్రియను పెంచడానికి మనం క్యారెట్ జ్యూస్‌ను తీసుకోవచ్చు. సీజనల్ వెజిటేబుల్స్ లో క్యారెట్ ముందంజలో ఉంటుందనడంలో సందేహం లేదు.

హోం మేడ్ క్యారెట్ రసం నిజం ఏమిటంటే ఇంట్లో తయారుచేసిన క్యారెట్ రసం మీకు ఎటువంటి దుష్ప్రభావాలను ఇవ్వదు. క్యారెట్ జ్యూస్‌ని అలవాటు చేసుకోవడం ద్వారా మీ ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలను అందజేస్తుంది? అర్థం చేసుకోవడం ముఖ్యం. క్యారెట్ జ్యూస్ మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా రక్షించడంలో మీకు సహాయపడుతుంది. ఇది హానికరమైన బాక్టీరియా, వైరస్ మరియు శరీరంలో మంట నుండి మిమ్మల్ని రక్షించడమే కాదు

చర్మ సంరక్షణ కోసం చర్మ సంరక్షణ కోసం మనం రెగ్యులర్ గా క్యారెట్ జ్యూస్ తీసుకోవచ్చు. ఇందులోని బీటా కెరోటిన్ మీ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. విటమిన్ ఎ మీ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. క్యారెట్ రసం చర్మ కణజాల పునరుత్పత్తిని ప్రోత్సహించడంలో కూడా ముందంజలో ఉంది. అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా, క్యారెట్ జ్యూస్ అద్భుతమైన ఆరోగ్యాన్ని మరియు జీర్ణ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. క్యారెట్ జ్యూస్ శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపడానికి కూడా సహాయపడుతుంది.

మధుమేహాన్ని నివారించడానికి క్యారెట్ జ్యూస్ మధుమేహం వంటి సమస్యలకు చికిత్స చేయడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. కానీ క్యారెట్ జ్యూస్‌లో గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇది క్యారెట్ రసంలో ఉంటుంది. శరీరంలో ఇది చాలా ఎక్కువ ఉంటే సమస్యలు వస్తాయి. అందువల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులకు క్యారెట్ రసం యొక్క ప్రయోజనాలు వాటిలో ఒకటి. ఎందుకంటే క్యారెట్ రసంలో కేలరీలు మరియు చక్కెర తక్కువగా ఉంటాయి. వాటిలోని ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు మధుమేహాన్ని నివారిస్తాయి.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు గుండె జబ్బులు ఉన్నవారికి క్యారెట్ జ్యూస్ మంచి ఎంపిక. ఇది మీ గుండెను బలంగా ఉంచుతుంది మరియు ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా శరీరాన్ని రక్షిస్తుంది. క్యారెట్ రసంలో విటమిన్ సి, ఇ మరియు ఫ్లేవోన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవన్నీ శరీరంలోని చెడు కొలెస్ట్రాలను తొలగించి మంచి

కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్ గుండె జబ్బులను నివారిస్తుంది.

కంటి ఆరోగ్యం కోసం క్యారెట్ జ్యూస్ కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది నిస్సందేహంగా మీ కంటి చూపు మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించవచ్చు. కంటి చూపు సరిగా లేకపోవడం వంటి సమస్యలతో బాధపడే వారికి క్యారెట్ జ్యూస్‌ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. విటమిన్ ఎ యొక్క స్టోర్‌హౌస్‌గా ఉన్నందున, మీరు దీన్ని ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా తినవచ్చు. ముఖ్యంగా చలికాలంలో క్యారెట్ జ్యూస్ తీసుకోవడం మంచిది.

క్యారెట్ రసం సిద్ధం క్యారెట్ జ్యూస్ ఎలా తయారు చేయాలో చాలా మందికి తెలియదు. క్యారెట్ రసాన్ని మిక్సర్‌లో తయారు చేయడం కంటే మంచి జ్యూసర్‌లో తయారు చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. అందుకు మూడు లేదా నాలుగు క్యారెట్లను తీసుకుని జ్యూస్ చేసి అందులో కాస్త నిమ్మరసం, తేనె కలపాలి. కేవలం రుచికి తేనె జోడించండి. అన్నింటిలో మొదటిది, ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా తక్కువగా ఉండవని అర్థం చేసుకోవాలి.

ఉలవలు తింటే.. ఈ అనారోగ్యాలు దూరం

ఉలవలు.. వీటిని పశువులకు దానాగా మాత్రమే పెడతారని చాలా మంది అనుకుంటారు. ఉలవలను చాలా తక్కువ మంది మాత్రమే వారి డైట్‌లో తీసుకుంటూ ఉంటారు. ఉలవలతో చారు, వలదలు ఇలా చాలా రకాల డిషెస్ తయారు చేసుకోవచ్చు. ఒక సారి ఉలవచారు బేస్ట్ చేస్తే.. అసలు వదిలి పెట్టరు. ఉలవలలో పోషకాలూ పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, జరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్లిపిడెమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. ముఖ్యంగా శీతాకాలం ఉలవలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

జీర్ణక్రియకు మంచిది.. ఉలవల్లోని కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఉలవలు మన డైట్‌లో చేర్చుకుంటే.. జీర్ణ ప్రక్రియ మెరుగవుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది.

మూగర్ సేషెంట్స్‌కు మంచిది.. ఉలవల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. డయాబెటిక్ పేషంట్స్ తరచుగా ఉలవలు తీసుకుంటే మంచిది. దీనిలో ఆల్ఫా-అమైలేస్ ఇన్హిబిటర్ ఉంటుంది. ఇది సీరం గ్లూకోజ్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణకు సహాయపడుతుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. ఉలవల్లో ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ కరగడానికి సహాయపడుతుంది. ఉలవలు తీతోజెనిక్ బైల్ ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. అందుకే ఇది యాంటీలిథోజెనిక్‌గా పని చేస్తుంది. అంటే కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిని తీసుకుంటే.. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయి.. ఉలవలు తరచుగా తీసుకుంటే.. కాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. కీళ్ల నొప్పులూ, ఇతరత్రా ఎముక సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడే వారూ, మహిళలూ, పిల్లలూ వీటిని కనీసం రెండు చెంచాలైనా

తీసుకుంటే రోజువారీ అవసరాలకు సరిపడా క్యాల్షియం శరీరానికి అందుతుంది. ఎముకలకు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. గాయాలు త్వరగా మానడానికి ఉలవలు తోడ్పడతాయి.

యాంటీ- మైక్రోబియల్.. ఉలవల్లో యాంటీ-మైక్రోబియల్ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి. గ్రామ్-పాజిటివ్, గ్రామ్-నెగటివ్ బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇది బాసిల్లస్ సబ్టిలిస్, స్టెఫిలోకాకస్ ఆరియస్, ఎస్చెరిచియా కోలి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

నెలసరి సమస్యలకు చెక్.. నెలసరి సమస్యలతో ఇబ్బంది పడేవారు వీటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లూ, ఖనిజ లవణాలూ... చర్మాన్ని, జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. బరువు అదుపులో ఉంటుంది.

ఉసిరి అందరికీ మంచిది కాదా

ఉసిరి ఔషధపరంగా చాలా మంచిది. వివిధ రకాల వ్యాధుల్ని దూరం చేయవచ్చు. ఉసిరితో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు..చర్మ సంరక్షణలో కూడా కీలకంగా ఉపయోగపడుతుంది. అయితే కొంతమంది లేదా కొన్ని రకాల వ్యాధులున్నవాళ్లు ఉసిరి ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు.

చలికాలంలో మార్కెట్‌లో ఉసిరి కాయలు సమృద్ధిగా లభిస్తాయి. చాలామంది ఇష్టంగా తింటారు కూడా. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపర్చేందుకు ఉసిరి కాయలు అద్భుతంగా ఉపయోగపడతాయి. చర్మ సంరక్షణలో కూడా ఉసిరి చాలా దోహదపడుతుంది. అయితే కొన్ని రకాల వ్యాధిగ్రస్తులు ఉసిరికాయలు అస్సలు తీసుకోకూడదు.

లో బ్లడ్ షుగర్: లో బ్లడ్ షుగర్ సమస్యతో బాధపడేవాళ్లు ఉసిరిని పూర్తిగా దూరం పెట్టాలి. ఎందుకంటే ఉసిరి తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ సమతుల్యత దెబ్బతింటుంది. లేనిపోని సమస్యలు ఎదుర్కొవల్సి వస్తుంది. అందుకే లో షుగర్ ఉండేవాళ్లు ఉసిరి కాయలు తినకూడదు.

జలుబు, దగ్గు: జలుబు, దగ్గు

సమస్యలున్నప్పుడు ఉసిరి తినకూడదు. ఎందుకంటే ఉసిరి స్వభావరీత్యా చలవ చేసేదిగా ఉంటుంది. కాబట్టి చలికాలంలో జలుబు, దగ్గు ఉన్నప్పుడు ఉసిరి తింటే సమస్య మరింత ఎక్కువౌతుంటుంది.

కడుపులో స్వెల్లింగ్: కొంతమందికి అకారణంగా కడుపులో స్వెల్లింగ్ సమస్య ఉంటుంది. ఈ పరిస్థితి ఉన్నప్పుడు ఉసిరి తినకూడదు. ఎందుకంటే ఈ సమస్య ఉన్నప్పుడు ఉసిరి తింటే అది కాస్తా ఎక్కువౌతుంది.

కిడ్నీ సమస్య: కిడ్నీ సమస్యతో బాధపడుతున్నప్పుడు ఉసిరిని పూర్తిగా దూరం పెట్టాలి. ఎందుకంటే ఉసిరి తినడం వల్ల శరీరంలో సోడియం పరిమాణం పెరిగిపోతుంది. సోడియం పరిమాణం పెరగడం వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమౌతాయి. అందుకే కిడ్నీ సమస్య ఉన్నప్పుడు ఉసిరికి దూరంగా ఉండాలి.

72 వార్డులో 2వ విడత ఇళ్ల పట్టాలు పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని పేదల జీవితాల్లో వెలుగులు చూడాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాలు పంపిణీ రెండవ విడత72వ వార్డ పెద్దగంట్యాడ సచివాలయం-3 లో వైయస్సార్ సిపి ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) చేతుల మీదగా మంగళవారం పట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వార్డ ఇన్చార్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి తన ధ్యేయం గా అనేక సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకుపోతున్నారని, అందులో భాగంగా వార్డ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధు, సచివాలయం సెక్రటరీస్ శౌమ్య, శ్రీను, మురళి, అనిత, సూర్య వాలంట్రీస్ రమ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్ట్ కార్యవర్గం ఎన్నిక

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం లో సుమారు 4 సంత్సరాలగా ప్రజలు, అధికారులతో మమేకమై ప్రజలు సమస్యలను ప్రభుత్వం, అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం దిశగా నడుస్తూ మండలంలో జర్నలిస్ట్ తమ పాత్ర పోషిస్తూ వర్కింగ్ జర్నలిస్ట్ లు కొనసాగుతున్నారు. బలభద్రపురం గ్రామంలోని శ్రీ దేవి భూదేవి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మరల యూనియన్ ఎన్నికలలో భాగంగా బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి. సభ్యుల తీర్మానం ప్రకారం అందరూ కలసి ఎన్నుకోవడం ద్వారా గౌరవ అధ్యక్షులు గా కొనాల వెంకటరెడ్డి (ప్రజాశక్తి),అధ్యక్షులుగా మరుకుర్తి అశోక్ (టీవీ5 న్యూస్), కార్య దర్శిగా శ్రీనివాసరెడ్డి (సాక్షి టీవీ), ఉపాధ్యక్షులు చిలుకోటి శివకుమార్ (ఇమేజ్)జెండర్ గా బుల్లిస్వామి రెడ్డి (జిల్లావాణి), సంయుక్త కార్యదర్శి గా పోసిన గంగాధర రావు (ఎం ఐ న్యూస్) సభ్యులుగా కర్రి శ్రీనాథ్ రెడ్డి (భారత్ 180జిల్లా స్టాఫ్ రిపోర్టర్,కర్రి వెంకటరెడ్డి (బి సి ఎన్ న్యూస్)సాయి (ఆశాజ్యోతి), నొక్క శ్రీనివాస్ (జై ఆంధ్ర), ప్రసాద్ (భారత్ 180న్యూస్), ఫణి (విజన్ టివి), మండ సుధీన్ రెడ్డి (అమోఘ న్యూస్), మండ ఆదిరెడ్డి (విశ్వా సమాచార్), విజయ్ కుమార్ రెడ్డి (ఏన్ న్యూస్), రత్నారెడ్డి (అఖండ భూమి న్యూస్), కర్రి దుర్గారెడ్డి (ప్రజావార్త)తో నూతన కార్యవర్గం ఎన్నుకోన బడింది. నూతన కార్యవర్గానికి ఆనపర్తి శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి మరెడ్డి శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కర్రిమకుందారెడ్డి, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిరమ్మ సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ రొంగలపద్మావతి అప్పాజీ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జంగా పీర వేంకట సుబ్బారెడ్డి, పలువురు నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలియచేశారు.

దక్షిణ మధ్య రైల్వే
రక్షణ మన్నిక నిర్మాణం
www.scr.indianrailways.gov.in
టి.నోటీస్ నెం.సికింద్రాబాద్-వాణిజ్య-816 ది.07-12-2022, తేది.02.12.2022

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన ప్రజలు కొరకు వేం : 27.12.2022 గం. 15.30 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వి.వె.నెం.01 టెండరు నెం. & తేదీ : ఎసికాంక్-ఇజికెఎ- ఎస్ఎన్ఈ-816-ది.02-12-23, తేది.02.12.2022 పని పేరు : విజయవాడ డివిజన్-సిగ్నల్ లలో విజయవాడ డివిజన్‌లోని సిగ్నల్ మరియు టెలికాం సదుపాయాలు 1. కాజీపేట పాత్ర (ప్రవేశం) వంటివంటి: రింపు స్టెథింగ్ ఫైట్ పంక్చుల చేయడంతో 5ం ట్రైపిట్ పాటిగిన్ పూర్తిగా ఇంటర్ లాకింగ్ చేయడంతో దూర్ల నిర్మాణంలో చేయుట. 2. సీడ్ఎ సీ & డ్యుప్లెక్స్ (రింగింగ్ టిప్పుల) లర్ల 24 కోచ్‌ల పాదచారి సీబంధితీ సీబంధిత్ కెజిటిలో ఆదేయు (యూడ్ర) ఏజిస్ట్రిక్ ప్రతిపాదిత విద్యాధనం.

వి.వె.నెం.02 పని వివరణ: మూసివేయు లేదా మరియు సమయం, సమయం: 15.30 గం.లు తేదీ : 27.12.2022

1) టెక్నిస్ట్రెల్ వివరములకు పై వివరు మరియు వేరే ముందు రోజు వరకు ఫైలింగ్ సమయాలు/ మార్పుల చేయబడేవిషయ వెబ్‌సైటులు కొరకు మా వెబ్‌సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

డివిజనల్ ట్రైన్స్ మేనేజర్ (ఎస్.టి.టి), విజయవాడ

A1428

వివరము సరుకులు/పదార్థాలు/ నిబంధనలు, మరియు ఎందుకు దాఖలుచేయు సైట్‌లోకోరకు వెబ్‌సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

నేటి సాయంత్రానికి తుఫానుగా బలపడనున్న వాయుగుండం

ఏఎండి వాతావరణ సూచన ప్రకారం ఆగ్నేయ బంగాళాఖాతం మరియు దక్షిణ అండమాన్‌ను ఆనుకుని మరింత బలపడిన అల్పపీడనం. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా పయనించి సాయంత్రానికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం. రేపు సాయంత్రానికి తుఫానుగా బలపడనున్న వాయుగుండం. ఎల్లుండి ఉదయానికి నైరుతి బంగాళాఖాతం సమీపంలోని ఉత్తర తమిళనాడు- దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరనున్న తుఫాన్ ఆ తదుపరి 48 గంటలు ఉత్తర తమిళనాడు - దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకుని కొనసాగనున్న తుఫాన్. దీని ప్రభావంతో ఎల్లుండి నుంచి మూడు రోజులపాటు దక్షిణకోస్తాలో ప్రకాశం, SPSR నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు. రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు. మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం. ఇప్పటికే ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి సూచనల జారీ. దక్షిణకోస్తా - తమిళనాడు తీరాల వెంబడి శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదు. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే వెనక్కి తిరిగి రావాలి. వర్షాల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఫ్యామిలీ ఫిజిషియన్" సేవలు వినియోగించుకోండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ వైద్య సేవలు ప్రజల ఇంటి వద్దకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజిషియన్ (డాక్టర్) సేవలను అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఎలమంచిలి మండలంలో నాడు నేడు పనులను పరిశీలించారు. ఎలమంచిలి సి.హెచ్.సి, రేగుపాలెం పి.హెచ్.సి., ఎలమంచిలి పట్టణంలోని కొత్తపేట పాఠశాలను పరిశీలించారు. వచ్చిన రోగులతో ఆయన మాట్లాడుతూ వైద్య సేవలను గూర్చి ఆరా తీశారు. రేగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలను పరిశీలించారు. ప్రతి పీహెచ్ సి పరిధిలో ఒక డాక్టరు నియమిత కాలంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం పరిశీలిస్తారని డీఎంహెచ్వో వెంపు తెలియజేయగా అక్కడికి వచ్చిన మహిళలను ఈ విషయమై కలెక్టర్ అడిగారు. మహిళలు తమ ఊరికి డాక్టర్ వస్తున్నారని చెప్పారు. అదేవిధంగా ఆ కార్యకర్తలను గూర్చి కూడా అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డీఎంహెచ్వో డాక్టర్ ఏ. హేమంత్, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలో అంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఈరోజు మనం స్వాతంత్ర్య ఫలాలను పూర్తిగా అనుభవిస్తున్నాముంటే అంబేద్కర్ చలువేనన్నారు. మహిళ అభివృద్ధే సమాజ పురోగతికి కొలమానమని చెప్పిన అంబేద్కర్ మాటలు గుర్తుంచుకోవాలన్నారు. ఆయన బోధనలతో స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఆయన రాజ్యాంగ నిర్మాత రచయిత న్యాయ ఆర్థిక శాస్త్రవేత్త మానవతావాది అని కీర్తించారు. కనింకోట జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థిని వెంకటలక్ష్మి అంబేద్కర్ గూర్చి చెప్పిన మాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్ బాబు, ఎస్సీ హాస్టల్ వార్డెన్లు విద్యార్థినిలు, ఫ్యూచర్ వరల్డ్ విద్యార్థులు పాల్గొన్నారు.

డా,, బి ఆర్ అంబెడ్కర్ ఒక పేరు కాదు శక్తి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి పట్టణం నందు అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఇన్చార్జ్ రవికుమార్ పెనుమూరు ఆధ్వర్యంలో, రాష్ట్ర బీజేపీ ఎస్సి మోర్చా కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజారావు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక పేరు కాదు శక్తి, పీడిత ,బాధిత ప్రజల ఆశా జ్యోతి. తను బాధలు అనుభవించి , భవిష్యత్ తరాల కొరకు, భారత ప్రజలందరికీ రాజ్యాంగ ఫలాలు ఇచ్చిన జ్ఞాన జ్యోతి. ప్రజలందరికి సమాన హక్కులతో పాటు, దేశ అభివృద్ధిలో భాగం చేస్తూ, క్రమశిక్షణ కొరకు విధులను తెలిపి, అందరికి సమాన న్యాయం కొరకై పటిష్ట చట్టాలను చేర్చి, అంటరానితనం రూపుమాపేందుకు, అహకాలెన్నో కల్పించి, బీద వర్గాలకు ఉన్నత స్థానం కల్పించి, స్త్రీలు, మహిళల అభ్యున్నతికొరకు, అనునిత్యం పొరాడిన మహా మనిషి, అందరికి విద్య దరిచేరితేనే దేశంలో ఉన్న అస్పృశ్యత దూరం అవుతుందని నమ్మిన గొప్ప మానవతా మూర్తి. ఎన్నెన్నో కష్టాలను భరించి, ప్రజల కొరకై జీవితం అంకితం చేసిన మన మనిషి, అంబేద్కర్ మహోన్నభావుడు.అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు స్వాతి రామచందర్,జిల్లా గిరిజన మోర్చా కోశాధికారి కిల్లో సహదేవ్,కార్ల దేవా, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గొల్లారి బాలరాజు, అరకు అసెంబ్లీ విస్తారక్ పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

జీసీల పథకాలు అమలు లో అంకెల గారడీ చేస్తున్న ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో బీసీల జనాభా దాదాపు 2.14 కోట్లు ఉంటే 137 కులాలలో కేవలం 5 రకాల కుల వృత్తులు చేసుకునేవారికే నవరత్నాలు అందుతున్నాయని జగన్ రెడ్డి పథకాలు అందరికీ అందే పథకాలని బీసీలకు ప్రత్యేకంగా ఇస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వం అంకెల గారడీతో మాయ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. స్వాతంబన పథకాలన్నిటికీ స్వస్తి పలికి విద్యోన్నత, వెస్ట్ ఆవైలబుల్ పథకాలు రద్దు చేశారని కఠిన నిబంధనలు పెట్టి వేదికి ఎదుక్కు మంగళం పాడారని రెండేళ్ల క్రితం 56 కార్పొరేషన్లు పెట్టి బీసీలు నియమించి నిధులు వసతులు లేని కార్పొరేషన్లు పెట్టి ఒక్క నమాదేశాన్ని నిర్వహించకుండానే వారి పదవీకాలం ఈనెల 7వ తేదీ తో ముగినిపోయిందని ఇది వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యత అని వెంకటరావు విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 137 రకాల బీసీ కులాలకు 13 కార్పొరేషన్లు, 9 పెడరేషన్ ద్వారా 1000 కోట్లకు పైగా స్వయం ఉపాధి యూనిట్లు అందజేసిందని ఆదరణ పనిముట్లు పథకాన్ని అమల్లోకి తెచ్చి అందజేశారని విశాఖ జిల్లాలో అనేకమంది బీసీలకు ఇవ్వాల్సిన ఆదరణ పనిముట్లు అందజేయకుండా వైసిపి ప్రభుత్వం అడ్డుకుందని టిడిపి హయాంలో కుల వృత్తులు చేసుకునేవారు పది శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేశారని రజకులకు వాషింగ్ మిషన్లు నాయి బ్రాహ్మణులు సెలూన్లకు సంబంధించిన పరికరాలు టైలర్లకు సరికొత్త కుట్టుమిషన్లు అందజేశారని ఇందుకు చంద్రబాబు ప్రభుత్వం 750 కోట్లు ఖర్చు చేసిందని అంతేకాక ప్రతి ఏటా 60,000 మంది బీసీలకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేసి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇచ్చిందని తెలుగుదేశం 5 సంవత్సరాల కాలంలో మూడు లక్షల మందికి బీసీలకు ప్రయోజనం కలిగిందని అలాగే బీసీల వివాహాలు, వేడుకల నిర్వహణకు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు పంచాయితీ స్థాయిలో బీసీ భవనాలకు 10 లక్షలు మండల స్థాయిలో 25 లక్షలు జిల్లాస్థాయిలో 50 లక్షలు అంచనాలతో పనులు మంజూరు చేసి నిధులు విడుదల చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఆ పనులను రద్దుచేసి బీసీలకు తీరని ద్రోహం చేశారని వెంకటరావు మండిపడ్డారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేసి కార్పొరేషన్ ద్వారా బీసీలకు రుణాలు అందజేయాలని వైసీపి ప్రభుత్వం వెంకటరావు డిమాండ్ చేశారు.

13 వ వార్డు లో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు 13వార్డు లో డాక్టర్. బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా కొండ నగర్-2, జెవిఎన్ఎస్ఆర్ఎం కాలనీ (శ్రీకాంత్ నగర్), రామకృష్ణాపురం లో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో వైసిఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, గోవింద్, బాబురావు, సత్యనారాయణ, పోలారావు, బేగం స్థానిక సంఘ సభ్యులు అప్పారావు నరసింహమూర్తి మధు అమృత రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల గుండెలలో ఎప్పటికీ నిలిచి ఉంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా కొండ నగర్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ ఆఫరి బస్టాప్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న గొప్ప విద్యావేత్త అయిన అంబేద్కర్ భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడని, ఆయన భారత రాజ్యాంగాన్ని ముఖ్యంగా నిమ్న జాతుల వారిని దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని రచించారని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడంలో ఆయన సఫలీకృతుడయ్యారని, నేడు రాజ్యాంగం ద్వారా మనకు లభించే హక్కులను పొందుతున్నామని పేర్కొన్నారు ఆయన మనకు అందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఆయన ఆడుగుజాడల్లో అందరము నడవాలని అమె పేర్కొన్నారు.

వేగి వీధిలో నేడు దత్తాత్రేయ జయంతి మహోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నున్న శ్రీ సంపత్ వినాయక శ్రీ సీతారామ శిరిడి సాయి సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దత్తాత్రేయ 24వ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఏడో తేదీ ఉదయం 6 గంటలకు కాగడ హారతి, పదిన్నరకు మహిళాంగర్షన పంచాయతనమునకు పంచామృతాభిషేకం, 11 గంటలకు సహస్ర గులాబీ అర్చన 12 గంటలకు భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 4:30 కు శ్రీ దత్తాత్రేయ హోమం పూర్ణాహుతి కార్యక్రమం సాయంత్రం 6:15 కు మహదాశీర్వచనం, స్వస్తి వాచకం సాయం సంధ్య హారతి సాయి చాలిసా పారాయణం, రాత్రి 8:30 కు పవళింపు సేవ కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

కథ :అసలైన మగాడు

డా. తిరుమల ఆముక్తమాల్యద (తిరుమలశ్రీ)

మగవాడే ఇంటి యజమాని. అతడు ఆశించినట్టే ఇంట్లో అన్ని పనులూ జరిగాలి. అందరూ అతడి మాటలే వింటూ, అతనికి నచ్చినట్టు నడుచుకోవాలి. అతడి మాటలకి ఇంట్లో ఎవరూ ఎదురుచెప్పకూడదు. అతడి మాటకు తిరుగులేదు అన్న భావనలో కూడిన వాతావరణంలో పుట్టి, పెరిగాడు తేజస్. తేజస్ ఉన్న ఊర్లోనే ఉంటున్న అమ్మమ్మవారి ఇంట్లో తాతయ్యవే పైచేయి. పల్లెటూరులో ఉన్న తేజస్ పితామహుడు పెద్ద వ్యాపారి. ఏకైక ధనవంతుడిగా చెలామణి అయ్యేవారు. ఊరిలో ఆయన సహాయం పొందని వారు లేరు. ధర్మానికి, న్యాయానికి కట్టుబడిఉండే ఆయన అంటే అందరికీ గౌరవం. అందుకే ప్రతి చిన్న సమస్యకి పరిష్కారానికి ఉన్న ఊర్లోనే కాక ప్రక్క ఊర్లలోనివారు కూడా ఆయన దగ్గరికి వచ్చేవారు. చిన్నప్పుడు ఇంట్లో తాతగారి హాయాంలో అన్ని వ్యవహారాలు జరిగేవి.

పట్టణంలో పెరిగిన తేజస్ ప్రతి సెలవులకు తాతయ్యదగ్గరికి వెళ్ళేవాడు. బడికి సెలవులిచ్చిన మొదటిరోజు ఉద్యోగస్తులైన తలిదండ్రులు వాడిని ఊర్లో దింపి, ఒక రెండురోజులుండి తిరిగి వెళ్ళిపోయేవారు. మళ్ళీ బడి తెరవడానికి ఒక వారం ముందు వచ్చి, తేజస్ ని పిలుచుకుని వచ్చేవారు. తాతయ్య వారిది ఉమ్మడి కుటుంబం కనుక యెప్పుడూ ఇంటినిండా మనుష్యులే. తేజస్ ఉడు పిల్లలున్నారు కాబట్టి నానమ్మ భోజనానికి రమ్మని పిలిచేదాకా ఆటల్లో మునిగిపోయేవాడు. పట్టణంలో ఎప్పుడూ ఆ క్లాసు, ఈ క్లాసు, కోచింగ్ లంటూ ఆటలకే కరువు. కనుక ఇక్కడ ఉన్నన్నిరోజులూ హాయిగా, ఉల్లాసంగా గడిపేస్తాడు తేజస్.

అంతే కాకుండా తాతయ్య కూడా ఉంటే ఆయనకి జరిగే మర్యాదలన్నీ తనకి కూడా అక్కడి పాలెర్లు, పనివాళ్ళు ఇవ్వటం మొదట్లో కాస్త ఇబ్బంది కలిగినా, తరవాత్తరవాత బాగా బంటబట్టాయి. మగవాడంటే ఇలాగే దర్జాగా ఉండాలి అనుకునేవాడు. తాతయ్య పొద్దున్నే లేచి కాలక్కృత్యాలు ముగించుకుని బయటికి వెళ్ళి, తిరిగి భోజనం కోసం మధ్యాహ్నం వచ్చేవారు. ఆయన వచ్చే సమయానికి అంతదాకా గట్టిగా మాట్లాడుతున్నఇంట్లోని ఆడవారు, పిల్లలు సైతం మాటలను ఆపేసేవారు. అందరూ ఆయన తో కలిసి, భోజనం చేసేవారు. తాతయ్య కాస్త విశ్రమించి మళ్ళీ యెక్కడికో బయటికి వెళ్ళేవారు. తిరిగి రాడం రాత్రి 7 గంటలకే. తర్వాత అందరితో కలిసి భోజనం చేసేటప్పుడు బయట జరిగే విషయాలను ఎంతో ఆసక్తికరంగా తాతయ్య చెప్పే విషయాలను అందరూ నోరూ, కళ్ళు అప్పజెప్పి వినేవాళ్ళు. తాతయ్య ఇంట్లో ఉంటే అందరికీ సంబరమే. ఇక తొమ్మిది గంటలకల్లా అందరూ పడుకోవాల్సిందే.

బుర్రమీసాలతో, మంచి ఆరోగ్యంతో, బాగా పెరిగిన కండలతో వస్తాదులా ఉన్న తాతయ్య ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటూ, అందరితోనూ ప్రేమతో ఉంటాడు. కోపమనేది అసలు రానేరాదు. భోజనంలో ఆధరువులో ఏ కూరలైనా తినడం, పంట అసలు రుచికరంగా లేకపోయినా కూడా వంకలు పెట్టడం. పట్టణంలో తన ఇరుగు, పొరుగు వారిళ్ళలోని మగవారు చీటికి, మాటికి భార్యలను తిట్టడం, కసరడం, చిన్నవిషయాలకు కూడా రెచ్చిపోయి కోపంతో అరవడం, కొన్ని సార్లు కొట్టడం లాంటివి చూసాడు తేజస్. అంతేకాక ఆడవాళ్ళంటే మగవారికి బానిస అన్నది తెలుసుకుని మనుషులకొమ్మని వారు తమ భార్యలకు చెప్పడం విన్నాడు కూడా. అందుకే వాడికి తాతయ్య ప్రవర్తన చాలా ఆశ్చర్యంగా అనిపించేది.

ఈ విషయం గురించి తాతయ్యనే అడగాలని నిశ్చయించుకుని, రాత్రి తాతయ్య పక్కలోకి చేరాడు తేజస్. మనవడేదో కోరిక కోరబోతున్నాడని ఊహించిన తాతయ్య " ఏరా! మనవడా! పక్కన కోరవు? ఏమైనా కావాలా? లేక పట్టణం పోవాలని ఉందా?" అనడిగాడు. "తాతా! నీకు కోపమే రాదా? అసలు ఆడవాళ్ళు దానిలా, అణుకువతో ఉండాలంటారు కదా? మరి మగవాడు ఎలా ఉండాలని ఎవరూ చెప్పలేదా? "

"మనవడా! మంచి ప్రశ్నవేశావురా. మన పెద్దవాళ్ళు ఒక మగవాడు ఎలా ఉండాలని చెప్పారో తెలుసా? పురుషుడు పనులు చెయ్యడంలో ఒక యోగిలాగా, కుటుంబాన్ని నడపడంలో నమర్థుడిగా, రూపంలో కృష్ణునిలాగా అందే ఎప్పుడూ సంతోషంగా, ఉత్సాహంగా, ఓర్పులో రాముడిలాగా, క్షమించే గుణాన్ని కలిగి ఉండాలి. భార్యే, తల్లే వండిన దాన్ని వంకలు పెట్టకుండా సంతృప్తిగా తినాలి. సుఖదుఃఖాలలో కుటుంబానికే మిత్రునివలె అండగా ఉంటూ, మంచి చెడ్డలలో పాలు పంచుకోవాలి." అని సమాధానమిచ్చారు తాతయ్య.

" మరి ఎప్పుడూ ఆడవారు ఇలా ఉండాలని అంటారే తప్ప" అంటున్న తేజస్ తో " అది ఆడ,మగ ఇద్దరూ సమానమే అని తెలుసుకొని మూర్ఖుడు తన అధికతను చాటుకోడానికే చెప్పే మాటలు" అన్న తాతయ్య లో ఒక అసలైన మగాడు కాదు కాదు ఒక మహాపురుషుడు కనిపించాడు తేజస్‌కి.

శంకర్ ఫౌండేషన్ విద్యార్థులకు కంటి సంరక్షణ పై అవగాహనా కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శంకర్ ఫౌండేషన్ లో విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, దువ్వాడ , విశాఖపట్నం విద్యార్థులకు ఆరోగ్య వంతమైన కంటి వైద్యము, కంటి సంరక్షణ పై ఒక అవగాహనా కార్యక్రమం ను ఈరోజు నిర్వహించారు.

విజ్ఞాన్ కళాశాలలో బి. ఫార్మా సీ, డి. ఫార్మా సీ చదువుతున్న 250 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహముతో పాల్గొన్నారు . Dr పి.శ్యామ్ కంటి వైద్యము లో శంకర్ ఫౌండేషన్ అందిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని , శస్త్ర చికిత్సలలో ఉపయోగిస్తున్న ఆధునిక విధానాలు గురించి ఈ విద్యార్థులకు వివరించారు.

శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ & గ్రూప్ సీఈఓ కే.బి.ఎన్. మణిమాల ఒక సందేశము లో కంప్యూటర్స్ పై విద్యను అభ్యసిస్తున్న నేటి విద్యార్థులు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలను చేయించుకొని దృష్టి లోపాలను సరిదిద్దు కోవాలని ఆమె తెలియచేసారు .

శంకర్ ఫౌండేషన్ ప్రజలకు చేస్తున్న సమాజసేవలను విజ్ఞాన్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ Dr. సత్యక్కి NSS UNIT ప్రోగ్రాం ఆఫీసర్, ఎం వినోద్ కుమార్ లెక్చరర్ కొనియాడారు. ఈ సందర్భముగా ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ రోగులకు ఫలాలను విద్యార్థులు పంచారు.

ఈ కార్యక్రమము లో కే. బంగారు రాజు , డీజీఎం (పి.ర్.), పీ. రమేష్ కుమార్, ఏ.జి .ఎం. , జి. సుభాషిణి, సీనియర్ మేనేజర్ , వినోద్ కుమార్ పాల్గొన్నారు.

గొప్ప సంస్కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గొప్ప సంస్కర్త అని, ఆయన రచించిన హక్కులు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు కొనియాడారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అప్పుడూ.. ఇప్పుడూ.. అంబేద్కర్ మహనీయుడేనని, ప్రజలు స్వతంత్రంగా బతకగలుగుతున్నారంటే రాజ్యాంగ స్ఫూర్తి పొందుతున్నారంటే ఆయన చలవేనన్నారు. ఐక్యతతో అందరూ ముందుకు పోయి ఆ హక్కుల్ని అందరికీ సమానంగా అందజేస్తేనే అంబేద్కర్ కు మనం ఇచ్చిన గౌరవం అన్నారు. అంతేకాకుండా విద్య అందుబాటు లేని రోజుల్లో ఆయన విద్యావేత్తగా పేరు పొందారని బడుగు, బలహీన వర్గాల వారికే కాకుండా అన్ని వర్గాల వారికి మేలు చేకూరేలా తను రచించిన రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వి సన్యాసిరావు, జె. శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, జెడి(అమృత్) విజాత భారతి, సిసిపి సురేష్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, పర్యవేక్షక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

అదిరిన సివిల్ డిఫెన్స్ విన్యాసాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ పౌర రక్షణ దినోత్సవం సందర్భంగా సీతంపేటలో నిర్వహించిన సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు చేపట్టిన విన్యాసాలు అందర్నీ ఆలరించాయి. 226వ బ్యాచ్ పౌర రక్షణ మౌళిక ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల్ని అభినందించారు. వాలంటీర్ల నుంచి ఆయనకు గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 50 మంది వాలంటీర్ల సేవలు కొనియాడారు. మంటల్ని అదుపు చేయడం, బహుళ అంతస్తుల నుంచి పౌరుల్ని రక్షించడం, శిథిలాల్లో చిక్కుకున్న వారిని వెలికి తీయడం, వైర్‌లెస్ సెట్ల ద్వారా కీలక సమాచారాన్ని చేరవేయడం వంటివి అబ్బురపరిచాయి. అత్యవసర పరిస్థితుల్లో సమాజ సేవకు అందుబాట్లో ఉండాలని ఉప పౌర రక్షణ అధికారి కె. భవానీ కోరారు. నిర్వహణంగా శిక్షణ అందిస్తున్న నిర్వాహకుల్ని జివిఎంసి కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో జోన్-3 జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, యూఎన్‌డీపీ పీడీ శ్రీనివాస రాజమణి, విశ్రాంతి డీఎం హెచ్‌వో డాక్టర్ పి. రామారావు, వైద్య, అగ్నిమాపక శాఖల సిబ్బంది, పోలీస్ కమ్యూనికేషన్ విభాగ సిబ్బంది, సివిల్ డిఫెన్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి జీవితం ఆదర్శనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ఆదర్శప్రాయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో ఆంధ్ర యూనివర్సిటీ నైపుణ్య శిక్షణ అధ్యాపకుడు డాక్టర్ చల్లా కృష్ణవీర అభిషేక్ రాష్ట్రపతి జీవిత చరిత్ర పై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంనూ రాజకీయాలలో రాణిస్తూ దేశ అత్యున్నత పదవిని అలంకరించి మహిళా లోకానికి ఆమె జీవితం ఆదర్శనీయమన్నారు. మహిళలు కుటుంబ పోషనే కాకుండా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అందుకు ఆమె జీవిత చరిత్ర నిదర్శనం అన్నారు. రాష్ట్రపతిగా ఆమె అందిస్తున్న సేవలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి. అటువంటి మహోన్నత వ్యక్తి జీవిత చరిత్ర రాసిన ప్రొఫెసర్ అభిషేక్ ని మేయర్ అభినందించారు.

బాగా ఆడండి... జిల్లాకు మంచి పేరు తీసుకురండి

విజయనగరం: క్రీడాకారులు పోటీ తత్వంతో బాగా ఆడాలని ఆయా జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పేర్కొన్నారు. ముఖ్యంగా విజయనగరం జిల్లా నుంచి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జోనల్ స్థాయితో పాటు, రాష్ట్ర స్థాయిలో బాగా ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సీఎం ట్రైబ్ మనీ కప్ టోర్నమెంట్ - 2022లో భాగంగా మంగళవారం విజ్జి స్టేడియం వేదికగా జోనల్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ శ్రావణితో కలిసి జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో అందరూ రాణించాలని, పోటీ తత్వం అలవర్చుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో జరిగే ఈ పోటీలను విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రీడా పసతుల కల్పనలో సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా జేసీ పేర్కొన్నారు. ఈ క్రమంలో జేసీ క్రికెట్ ఆడి అందరినీ ఆలరించారు. రెండు రోజుల పాటు జరిగే క్రీడా పోటీల్లో విశాఖపట్నం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, పాడేరు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల నుంచి క్రీడాకారులు

పాల్గొంటారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ రేవతి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కౌశిక్, డీఎస్‌డీవో అప్పలనాయుడు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

సకాలంలో స్పందిస్తే ప్రాణాలు పదిలం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): రహదారి ప్రమాదాలు సంబంధించినప్పుడు సకాలంలో స్పందించి స్వల్ప వ్యవధిలో క్షతగాత్రుని ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాల కాపాడ్డానికి అవకాశం ఎక్కువ ఉంటుందని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో మంగళవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమానికి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే 1066 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి అలసత్యం వహించ ప్రమాదాలు గురైన క్షతగాత్రులు ఆరోగ్య పరిస్థితి జఠిలమవుతుందని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. అపోలో సీనియర్ కార్డియాలజిస్ట్ దివ్య కుమార్ బారువా మాట్లాడుతూ హృద్రోగానికి సంబంధించిన విషయంలో హార్ట్ ఎటాక్ గురైన వ్యక్తిని అస్పత్రికి చేరేలోగా ఎటువంటి ప్రాథమిక చికిత్స జరపాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. సీనియర్ కార్డియాలజిస్ట్ నందకుమార్ పాణిగ్రహి కూడా రహదారి ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలు గురించి వివరించారు. డాక్టర్ రవిరాజ్ డాక్టర్ మధుసూదన్ బాబు కూడా ఈ సదస్సులో పాల్గొని పలు సూచనలు అందించారు. అనంతరం అపోలో ఉద్యోగులు, యువకులు ఆరిలోవ అపోలో ఆసుపత్రి నుంచి వెంకోజిపాలెం వరకు రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా బైకులపై ర్యాలీ నిర్వహించారు.

నాడు -నేడు పనులకు ఇసుక కొరత లేకుండా చుడండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాడు-నేడు , జగనన్న హౌసింగ్ నిర్మాణ పనులకు ఇసుక , సిమెంట్ కొరత లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో హౌసింగ్, విద్య, గనుల శాఖల అధికారులతో ఆయా నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ తదితర సామాగ్రి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న ఇండ్ల లేఔట్లు ,నాడు నేడు పనులకు ఇసుక , సిమెంటు సరఫరా లో ఎటువంటి కొరత లేకుండా చూడాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. గృహ నిర్మాణాలపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు . పైడివాడ అగ్రహారంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి ముందుగా ఇసుక సరఫరా చేయాలన్నారు. జేన్మెంట్ స్థాయిలోనే ఎగుడు దిగుడు లేకుండా క్రమ పద్ధతిలో సమాంతరంగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు

అనంతరం సిమెంట్ , స్టై యాస్ , ,సీటి సరఫరాకు సంబంధించి పలు క్రషర్ మొదలైనవి సరఫరాకి సూచనలు చేశారు.

నంబంధించి అధికారులతో ఈ సమావేశంలో గనుల శాఖ ఉప చర్చించారు. జిల్లాలో మైన్స్ కి సంచాలకులు డి వి ఎస్ ఎన్ రాజు సంబంధించి సమస్య ఉన్నట్లయితే ,జిల్లా విద్యా శాఖాధికారిణి చండ్రకళ పక్క జిల్లాల నుంచి ఏర్పాట్లు , హౌసింగ్ డీఈలు, సంబంధిత చేయాలని గనుల శాఖ అధికారి కి శాఖల అధికారులు , ఇళ్ల నిర్మాణ ఆదేశించారు. అదేవిధంగా జగనన్న సంస్థల ఏజెంట్స్ తదితరులు లేఔట్లలో అప్రోచ్ రోడ్లు , విద్యుత్ పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందేలా కృషి చేయాలని వివిధ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యానికి నగరమైన విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె 11వ వార్డు డ్రైవర్స్ కాలనీలో శంకర్ ఫౌండేషన్ , ఆత్మ సంతృప్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ ఆత్మ తృప్తి చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం నిరంతరం పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారి కొరకు నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి కావలసిన మందుల తో పాటు చక్ర చికిత్స అందిస్తున్నారని అందుకు వారిని మేయర్ అభినందించారు. ఇటువంటి శిబిరాలు విశాఖ నగరంలో ఉన్న ప్రతి మురుకువాడలలో ఏర్పాటు చేసినట్లయితే చాలామంది పేదవారికి మనం వైద్యం అందించగలుగుతామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి వార్డులో ఒక ఆస్పత్రి నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ రోహిణి వైద్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.